RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 197 | బుధవారం 12 - 02 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## తులసిబాబు బెయిల్ పిటిషన్.. నిర్ణయం ఆ రోజే వెల్లడిస్తామని చెప్పిన హైకోర్టు




ఫిబ్రవరి 14న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయస్థానం ప్రకటించింది.

సుప్రీంకోర్టులో ఆరు వారాల పాటు ప్రభావతి ఊరట పొందారు.

అమరావతి: ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో తులసి బాబు బెయిల్

## హీటెక్కిన జిహెచ్ఎంసి రాజకీయం.. బీఆర్ఎస్, బీజేపీ మాస్టర్ ప్లాన్ ఇదే..




హైదరాబాద్: జిహెచ్ఎంసి రాజకీయం మరోసారి హీటెక్కింది. ఒక వైపు స్టాండింగ్ కమిటీ ఎన్నికలు, మరో వైపు మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాస తీర్మాన వ్యవహారం కాక రేపుతుంది. నేటితో ప్రస్తుత పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి కావడంతో ఏ క్షణంలోనైన మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పెట్టేందుకు బీఆర్ఎస్, బీజేపీ ప్లాన్ చేస్తున్నాయి.

## భారీ రికార్డు ముంగిట టీమిండియా కెప్టెన్..




అహ్మదాబాద్ వేదికగా భారత్, ఇంగ్లండ్ మూడో వన్డే

మరో 13 రన్స్ చేస్తే వన్డేల్లో ఫాస్టెస్ట్ గా 11వేల రన్స్ చేసిన రెండో ప్లేయర్ గా రోహిత్ రికార్డు

ఇప్పటివరకు 259 ఇన్నింగ్స్ ల్లో 10,987 పరుగులు చేసిన హిట్‌మ్యాన్

భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ ఓ భారీ రికార్డు ముంగిట ఉన్నాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 11 వేల రన్స్

## కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు




2

- ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు అధికారుల వెల్లడి
- మీసేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించాలని అధికారుల ఆదేశాలు

హైదరాబాద్,: రేషన్ కార్డుల కోసం ప్రజాపాలన లేదా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని పౌరసరఫరాల శాఖ వర్గాలు చెబుతున్నాయి. ప్రజాపాలన కార్యక్రమంలో

# జైల్లో పెడతామని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నాం: కేటీఆర్

- పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కేటీఆర్
- ముగ్గురు మంత్రులు కలిసి ఖమ్మం జిల్లాలో ఏకగ్రీవానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపణ
- బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్న కేటీఆర్




హైదరాబాద్ : ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా, విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నా ప్రజా సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్రజా వ్యతిరేక పాలనపై ఇక ముందు కూడా కొట్లాడతామన్నారు. హైదరాబాద్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో జరిగిన ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

## ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకం ఉత్తమ్ కుమార్ రెడ్డి

- పట్టభద్రుల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం
- స్థానిక సంస్థల ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలు రిహార్సల్స్ అన్న మంత్రి




నిజామాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్-మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు దోహదపడతాయని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత ప్రతిష్ఠాత్మకమన్నారు. ఈరోజు బంజారాహిల్స్‌లోని తన నివాసంలో పార్టీ శ్రేణులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పట్టభద్రుల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులను అప్రమత్తం చేసి పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపునకు రూట్ మ్యాప్ రూపొందించుకోవాలని నేతలకు సూచించారు. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు రిహార్సల్స్ అవుతాయన్నారు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి




అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశం

జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసిన బండి సంజయ్

గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిది మంది హైదరాబాద్ వాసులు మృతి చెందడంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వెంటనే అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

### జబల్‌పూర్ కలెక్టర్‌కు బండి సంజయ్ ఫోన్

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జబల్‌పూర్ కలెక్టర్‌కు ఫోన్ చేశారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారంకు చెందిన వారని తెలియడంతో ఆయన జబల్‌పూర్ కలెక్టర్, ఎస్పీలకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రమాదం జరిగిన తీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు అన్ని విధాలుగా సహాయం చేయాలని కోరారు. మృతదేహాలకు వెంటనే పంచనామా చేసి, త్వరగా స్వస్థలాలకు త్వరగా పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎనిమిదికి చేరిన మృతుల సంఖ్య మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు




- తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు.
- గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు.
- ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని

అమరావతి, ఫిబ్రవరి 11: మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు.


## జగన్ నిర్ణయం.. రోజాకు చెక్ పెట్టేందుకేనా..

- వైసీపీలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది.
- స్వయంగా ఆ పార్టీ అధినేతే కొందరికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారట.
- అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం




అమరావతి, ఫిబ్రవరి 11: వైసీపీలో ఏదో జరుగుతోంది.. ఇప్పటికే పలువురు ముఖ్య నేతలు ఆ పార్టీని వీడగా.. ఇప్పుడు స్వయంగా ఆ పార్టీ అధినేతే కొందరికి చెక్ పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారట. ఇప్పుడిదే అంశంపై ఏపీ పాలిటిక్స్‌లో.. ముఖ్యంగా వైసీపీలో హాట్ హాట్ డిస్కషన్ నడుస్తోంది. ఇంతకీ జగన్ రెడ్డి పార్టీలో ఏం జరుగుతోంది. ఎవరిని పంపించేందుకు పొగ పెడుతున్నారు. ఎవరి రాక కోసం ఎవరిని బలి చేసే ప్రయత్నం జరుగుతోంది. ఇంట్రస్టింగ్ స్టోరీ మీకోసం.. ఫ్యాన్ పార్టీలో.. ఓవైపు కొన్ని రెక్కలు తమంతట తాము విడిపోతుంటే.. మరోవైపు.. ఉన్న రెక్కలను సైతం ఊడగొట్టే ప్రయత్నాలను చేస్తున్నారట ఆ పార్టీ అధినేత. జరుగుతున్న పరిణామాలను గమనిస్తున్న పార్టీ నేతలు.. ఇవేం పనులు అని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారట. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే.

## ఢిల్లీలో కేంద్రమంత్రి కుమారస్వామితో పురందేశ్వరి భేటీ



- స్టీల్ ప్లాంట్ అంశం ప్రస్తావించానని వెల్లడి
- ప్లాంట్ ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారని వివరణ

రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నేడు కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో భేటీ అయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర మంత్రితో చర్చించానని వెల్లడించారు. ఉద్యోగులకు ప్రతి నెల జీతాలు అందేలా చూస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. ఈ భేటీలో కేంద్ర సహాయమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురందేశ్వరి... కుమారస్వామికి వినతి పత్రం కూడా సమర్పించారు. ఈ భేటీకి సంబంధించిన వివరాలు, ఫొటోలను ఆమె సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## బీజేపీలో చేరిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ

సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్ కూడా బీజేపీలో చేరిక

వారిని బీజేపీలోకి ఆహ్వానించిన ఎంపీ డీకే అరుణ





స్థానిక ఎన్నికల వేళ తెలంగాణలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మిగతా..2లో

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు కుటుంబంతో సహా వచ్చిన ముఖేశ్ అంబానీ

తల్లి, భార్య, పిల్లలతో ప్రపంచ అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు ముఖేశ్ అంబానీ

పడవలో ప్రయాణించిన కుటుంబం

సామాజిక మాధ్యమంలో వీడియోలు వైరల్



ఢిల్లీ: ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు ప్రముఖ పారిశ్రామికవేత్త ముఖేశ్ అంబానీ, ఆయన కుటుంబం వచ్చింది. ముఖేశ్ అంబానీ తల్లి కోకిలాబెన్ అంబానీ, భార్య, పిల్లలు ప్రపంచ మిగతా..2లో

## ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి

- ఐదేళ్లలో గాడి తప్పిన పాలనను తాము 8 నెలల్లో గాడిలో పెట్టే ప్రయత్నం
- అమరావతిలోని సచివాలయంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు.
- సంపద సృష్టించి పేదలకు పంచాలన్నారు.




అమరావతి, ఫిబ్రవరి 11: ప్రభుత్వం ఏర్పడినప్పుడల్లా.. ఏదో ఒక సవాల్ ఉండేదని.. కానీ ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. గత ఐదేళ్లలో గాడి తప్పిన పాలనను తాము 8 నెలల్లో గాడిలో పెట్టే ప్రయత్నం చేశామన్నారు. ఒక్కో సమస్యను అధిగమిస్తూ ముందుకెళ్తున్నామని వివరించారు. ఫైళ్ల పరిశీలనలో వేగం పెరగాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించినప్పుడే మంచి ఫలితాలు ఇది ఎవరినో ఎత్తి చూపే ప్రయత్నం అయితే కాదని.ఇది వ్యవస్థ మెరుగుపడాలనే

## ఇన్ని సవాళ్లు ఎదుర్కోవడం ఇదే తొలిసారి

తమ ఉద్దేశ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం అమరావతిలోని సచివాలయంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. సంపద సృష్టించి పేదలకు పంచాలన్నారు. సమర్థ నాయకత్వం ఉంటేనే అది సాధ్యమవుతోందని ఆయన స్పష్టం చేశారు. గత ఐదేళ్ల విధ్వంసంతో చాలా వెనుక బడిపోయామని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. రేపటికి మన ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు అవుతోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనను ప్రజలు అంగీకరించలేదని.. అందుకే మనపై విశ్వాసం పెట్టుకొని భారీ మద్దతు ఇచ్చారన్నారు. అలాగే ఇప్పటికే ఏడు శ్వేత పత్రాలు ఇచ్చామని వివరించారు. అదే విధంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని నిర్దేశించుకొన్నామన్నారు. 15 శాతం వృద్ధి రేటుతో మన ఆర్థిక వ్యవస్థ సుస్థిరం కావాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. అప్పులు సైతం తీర్చాలన్నారు. వనరులు అవేనని.. అధికారులు సైతం వాళ్లేనని.. కానీ వృద్ధిలో వ్యత్యాసం రావాలంటే కార్యదక్షత అవసరమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు.. మంత్రులతోపాటు ఉన్నతాధికారులక ఉద్బోధ చేశారు.

## తులసిబాబు బెయిల్ పిటిషన్.. నిర్ణయం ఆ రోజే వెల్లడిస్తామని చెప్పిన హైకోర్టు

పిటిషన్ పై హైకోర్ట్‌లో వాదనలు ముగిసాయి. ఫిబ్రవరి 14న నిర్ణయం వెల్లడిస్తామని న్యాయస్థానం ప్రకటించింది. అప్పటి వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై సీఐడీ కార్యాలయంలో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో కామేపల్లి తులసి బాబు అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తులసి బాబు గుంటూరు జిల్లా జైల్లో రిమాండ్‌లో ఉన్నారు. రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తులసిబాబు ఈ నెల 8న అరెస్టు అయ్యాడు. అరెస్ట్ అనంతరం అతడిని కోర్టులో హాజరుపరచగా న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది. దీంతో తనకు బెయిల్ ఇవ్వాలని నిందితుడు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ కేసులో రఘురామ ఇంప్లీడ్ పిటిషన్ వేయగా అందుకు న్యాయస్థానం అనుమతించింది. ఇదిలా ఉంటే, రఘురామకృష్ణంరాజుపై కస్టోడియల్ టార్చర్ చేసినా ఎలాంటి గాయాలు లేవని మెడికల్ రిపోర్ట్ మార్చారని గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటెండెంట్ ప్రభావతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో అరెస్ట్ కాకుండా సుప్రీంకోర్టులో ఆరు వారాల పాటు ప్రభావతి ఊరట పొందారు. ఇటీవల ఎస్పీ కార్యాలయంలో ఆమె విచారణకు హాజరైయ్యారు.

## బీజేపీలో చేరిన మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ

మాజీ ఎంపీ సీతారాం నాయక్, బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కల్యాణ్ నాయక్ నేతృత్వంలో తాజాగా ఇద్దరు కాంగ్రెస్ నాయకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ ఢిల్లీలోని తన నివాసంలో పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సభావత్ శ్రీనివాస్ నాయక్, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి సభావత్ విజయ ఉన్నారు. కష్టపడి పనిచేస్తే తప్పక గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కార్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలకు ఆకర్షితులై కమలం పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఇక రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని అరుణ మండిపడ్డారు. మహిళలకు ఉచిత బస్సు పథకం తప్పితే, కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ కూడా సరిగా అమలు కావడం లేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇటీవల చేపట్టిన కులగణన తప్పులతడకగా ఉందని విమర్శించారు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని అరుణ జోస్యం చెప్పారు.

## ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు కుటుంబంతో సహా వచ్చిన ముఖేశ్ అంబానీ

అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో వచ్చిన వారు, అక్కడి నుంచి కారులో ప్రయాగ్‌రాజ్ చేరుకున్నారు. కుటుంబమంతా కలిసి పడవలో ప్రయాణించారు. త్రివేణి సంగమానికి చేరుకున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమంలో వైరల్ అయ్యాయి. కుంభమేళాలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, పలువురు కేంద్రమంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ముగింపు దశకు వస్తున్న నేపథ్యంలో భక్తుల తాకిడి పెరిగింది. 350 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్న, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. 50 కిలోమీటర్ల దూరం వెళ్లడానికి కూడా పది నుంచి పన్నెండు గంటలు పడుతోంది. త్రివేణి సంగమంలో ఇప్పటి వరకు 44 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు అధికారులు తెలిపారు.

## జైల్లో పెడతామని బెదిరిస్తున్నా రేవంత్ రెడ్డితో పోరాటం చేస్తున్నాం: కేటీఆర్

పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. వారి కుట్రల్ని బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకుంటారని అన్నారు. ఖమ్మం జిల్లాలో 2014 తర్వాత బీఆర్ఎస్ ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. పువ్వాడ అజయ్ వంటి నాయకులు ఓడిపోవడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా పార్టీ ఓడిపోయిందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లోనే ఉంటోందన్నారు. ఖమ్మంలో ఇటీవల వరదలు వస్తే అందరికీ పువ్వాడ అజయ్ గుర్తుకువచ్చాడన్నారు. వరదల సమయంలో జిల్లా మంత్రుల వల్ల పైసా ఉపయోగం కనిపించలేదని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోవడంతో ఎంతో నష్టపోయామనే అభిప్రాయంతో తెలంగాణ ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. త్వరలో తాను ఖమ్మంలో పర్యటిస్తానని కేటీఆర్ అన్నారు.

## హీటెక్కిన జిహెచ్ఎంసి రాజకీయం.. బీఆర్ఎస్, బీజేపీ మాస్టర్ ప్లాన్ ఇదే..

ఈ క్రమంలోనే తమ కార్పొరేటర్లకు దిశ నిర్దేశం చేయనున్నారు. ఇటీవల బీజేపీ కార్పొరేటర్లతో రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సమావేశమైన సంగతి తెలిసిందే. రేపు మాజీ మంత్రి తలసాని బిఆర్ఎస్ కార్పొరేటర్లతో సమావేశం కానున్నారు. స్టాడింగ్ కమిటీలో పోటీ, మేయర్, డిప్యూటీ మేయర్ పై అవిశ్వాసం పై కార్పొరేటర్లతో తలసాని చర్చించనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ అవిశ్వాసం పెడితే తాము తీర్మానం పెట్టి తీరుతామంటున్నారు బీజేపీ కార్పొరేటర్లు. ఎల్లుండి కాంగ్రెస్ కార్పొరేటర్లతో సిటీ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ కానున్నారు. ఇదిలా ఉంటే, స్టాండింగ్ కమిటీ ఎన్నికకు నలుగురు కార్పొరేటర్లు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి ఇద్దరు, బీఆర్ఎస్ నుంచి ఇద్దరు కార్పొరేటర్లు నామినేషన్ వేశారు. బీఆర్ఎస్ నుంచి కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, అడ్డగుట్ట కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మి నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ నుంచి హిమాయత్ నగర కార్పొరేటర్ మహాలక్ష్మి గౌడ్, రామచంద్రాపురం కాంగ్రెస్ కార్పొరేటర్ పుష్ప నామినేషన్లు దాఖలు చేశారు.రిటర్నింగ్ అధికారికి కార్పొరేటర్లు తన నామినేషన్ పత్రాలను అందించారు. ఈ నెల 17 వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుంది. నాలుగేళ్లుగా తమకు స్టాండింగ్ కమిటీలో చోటు లేదని.. ఈసారి తప్పకుండా గెలుస్తామని కాంగ్రెస్ కార్పొరేటర్లు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, పార్టీలకు అతీతంగా బీజేపీ కార్పొరేటర్లు కూడా మాకు ఓటేస్తారంటున్నారు బీఆర్ఎస్ కార్పొరేటర్లు.

## కిటకిటలాడుతున్న మీసేవ కేంద్రాలు

వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, కాబట్టి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఇదివరకు కూడా తెలిపారు.

మీసేవ కేంద్రాలు కిటకిట

రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటును కల్పించడంతో మీసేవ కేంద్రాలు కిటకిటలాడుతున్నాయి. కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాలని మీసేవ అధికారులను పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు ఆదేశించడంతో సోమవారం సాయంత్రం నుండి స్వీకరిస్తున్నారు. పలు మీసేవ కేంద్రాల్లో ఉదయం నుండే వరుస కట్టారు. సోమవారం రాత్రి నుండి ఈ వెబ్ సైట్ అందుబాటులోకి వచ్చినట్లు నిర్వాహకులు వెల్లడించారు.

## మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ముఖ్యమంత్రి

జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ఉత్తర ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వారు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఒక లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మృతులంతా హైదరాబాద్‌లోని నాచారం ప్రాంతానికి చెందిన వారిని అధికారులు తెలిపారు. జబల్‌పూర్‌లోని సిహోరా సమీపంలో ఈరోజు ఉదయం ఎనిమిదిన్నర గంటల ప్రాంతంలో సిమెంట్ లోడుతో వెళుతున్న లారీ జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో రావడంతో ఈ విషాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. బస్సులో ఉన్న మిగతా వారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సిహోరా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన మినీ బస్సు రిజిస్ట్రేషన్ 'ఏపీ' అని ఉండటంతో తొలుత వీరు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారని భావించారు. అయితే, మృతదేహాల వద్ద లభ్యమైన ఆధారాల ద్వారా మృతులను తెలంగాణలోని నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

# జగన్ నిర్ణయం.. రోజాకు చెక్ పెట్టేందుకేనా..

మొదటి పేజి తరువాయి

ఈ ఎన్నికల్లో పంక పార్టీ కేవలం 11 సీట్లు మాత్రమే గెలుచుకుంది. ఇక టీడీపీ నేతృత్వంలోని కూటమి పార్టీలు భారీ సీట్లతో జయకేతనం ఎగురవేశాయి. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఇక అప్పటి నుంచి వైసీపీ పతనం స్టార్ట్ అయ్యింది. ఆ పార్టీకి ఇక భవిష్యత్ లేదని భావించిన పలువురు ముఖ్య నేతలు.. వైసీపీని వీడారు. మరికొందరు వీడే ప్లాన్స్ చేసుకుంటున్నారు. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, తాజా రాజ్యసభ సభ్యులు సైతం జగన్‌కు గుడ్ బై చెప్పి.. తలోదారి చూసుకున్నారు. ఫలితంగా క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి బలమైన నాయకుల కొరత ఏర్పడింది. ఇలాంటి క్రమంలో వైసీపీలో ఓ ట్విస్ట్ చోటు చేసుకుంది. సాధారణంగా ఉన్న బలాన్ని కాపాడుకోవడంతో పాటు.. కొత్త బలాన్ని తెచ్చుకోవడం కోసం ఏ పార్టీ అయినా.. ఏ రాజకీయ నాయకుడైనా ప్రయత్నిస్తారు. కానీ, వైసీపీలో మాత్రం సీన్ రివర్స్ అవుతోందట. అందుకే ఈ విసయంలో పెద్ద చర్చనీయాంశమైంది. ఇంతకాలం నేతలు తమ పొలిటికల్ కెరీర్ కోసం వైసీపీని వీడుతూ వస్తుండగా.. ఇప్పుడు వైసీపీ అధినేతే స్వయంగా కొందరిని పంపించే ప్రయత్నాలు చేస్తున్నారట. మాజీ మంత్రి రోజాను పార్టీ నుంచే సాగనంపే ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. రోజా సేవలు ఇక చాలని.. బలమైన నాయకుడు అవసరమని వైసీపీ అధినేత జగన్ భావిస్తున్నారట. ఇందులో భాగంగానే.. గాలి ముద్దు కృష్ణమ నాయుడు రెండో కుమారుడిని వైసీపీలోకి చేర్చుకునేందుకు సిద్ధమయ్యారు జగన్. యువ నాయకుడు గాలి జగదీష్.. బుధవారం నాడు జగన్ సమక్షంలో వైసీపీలో చేరే అవకాశం ఉందంటున్నారు. అయితే, ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. జగదీష్ చేరికపై రోజాకు కనీస సమాచారం కూడా ఇవ్వలేదట. ఈ విషయంపైనా వైసీపీలో



బిగ్ డిస్కషన్ నడుస్తోంది. నగరి నియోజకవర్గానికి రోజాను దూరం చేయాలనే.. జగన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నగరిలో రోజా ఘోరంగా ఓడిపోయింది. రోజా నాయకత్వాన్ని వైసీపీ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తూ వచ్చారు. దాని ఫలితమే.. అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఓటమి. గ్రామ స్థాయిలో సర్పంచ్‌ల నుంచి.. జడ్పీటీసీల వరకు చాలా మంది వైసీపీ నాయకులు రోజాని వ్యతిరేకించి.. రోజాకు వ్యతిరేకంగా పని చేశారు. ఇప్పటికీ ఆమె నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూనే ఉన్నారు. పార్టీ అధినేత జగన్‌కు రోజాపై అనేక ఫిర్యాదులు కూడా చేశారు. ఈ క్రమంలోనే.. ఇక రోజా సేవలకు సెలవు చెప్పాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇందులో భాగంగానే యువ నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తున్నారట. వాస్తవానికి జగన్ కష్టకాలంలో ఉన్నప్పుడు రోజా వైసీపీ కోసం చాలా ఫైట్ చేశారు. ఆయన ప్రత్యర్థులు చేసిన కామెంట్స్, విమర్శలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చేశారు. ప్రత్యర్థులపై తనదైన శైలిలో ఫైర్ అవుతూ.. ఫైర్ బ్రాండ్‌గా గుర్తింపు పొందారు. మరి అలాంటి నాయకురాలిని జగన్ దూరం పెట్టాలని భావిస్తున్నట్లు వస్తున్న వార్తలు సంచలనం రేపుతున్నాయి. మరి నిజంగానే రోజాను పక్కనపెట్టే ఉద్దేశ్యంతోనే జగన్ ఈ నిర్ణయం తీసుకున్నారా.. రోజా ప్రాధ్యాన్యతను తగ్గించి జగదీష్‌కు ప్రాధన్యతను కల్పిస్తారా.. ఒకవేళ అదే జరిగితే రోజా భవిష్యత్ ఏంటి అనేది తెలియాలంటే.. జరుగబోయే పరిణామాల కోసం వేచి చూడాల్సిందే.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు

మొదటి పేజి తరువాయి

తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళు_న్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి వస్తాయని భయపడుతున్నారని చెప్పారు. ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.



### సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్‌పై విచారణలో కీలక పరిణామం

గత ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల అప్పులు ఆటోమేటిక్‌గా చెల్లింపులు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# భారీ రికార్డు ముంగిట టీమిండియా కెప్టెన్..

మొదటి పేజి తరువాయి

చేసిన రెండో ప్లేయర్ గా రికార్డుకెక్కుతాడు. క్రికెట్ దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, సౌరభ్ గంగూలీ, జాక్వెస్ కలిస్, రికీ పాంటింగ్ లను అధిగమించి ఫాస్టెస్ట్ గా ఈ మార్క్ ను అందుకున్న ఆటగాడిగా హిట్‌మ్యాన్ చరిత్ర సృష్టిస్తాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్ ల్లో 10,987 పరుగులు చేశాడు. రేపు అహ్మదాబాద్ వేదికగా ఇంగ్లండ్ తో జరిగే మూడో వన్డేలో ఈ రికార్డును అందుకునే అవకాశం ఉంది. సచిన్ 259 ఇన్నింగ్స్ ల్లో ఈ మైలురాయిని అందుకోగా, పాంటింగ్ 286 ఇన్నింగ్స్ ల్లో సాధించాడు. సౌరభ్ గంగూలీ 288 ఇన్నింగ్స్ ల్లో ఈ ఫీట్ ను సాధిస్తే... జాక్వెస్ కలిస్ 293 ఇన్నింగ్స్ ల్లో ఈ మైలురాయిని చేరుకున్నాడు. కాగా, ఈ అరుదైన జాబితాలో టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. అతను కేవలం 222 ఇన్నింగ్స్ ల్లోనే ఈ ఫీట్ ను నమోదు చేశాడు.



ఇక ఇంగ్లండ్ తో జరిగిన రెండో వన్డేలో అద్భుతమైన సెంచరీ (119)తో రోహిత్ ఫామ్‌లోకి వచ్చిన విషయం తెలిసిందే. ఇది వన్డేల్లో అతనికి 32వ శతకం కాగా... అంతర్జాతీయ క్రికెట్ లో 49వ సెంచరీ. హిట్‌మ్యాన్ మరో శతకం చేస్తే సచిన్ (100), కోహ్లీ (81) తర్వాత 50 సెంచరీలు చేసిన మూడో భారత క్రికెటర్ గా రికార్డుకెక్కుతాడు. కాగా, గత కొంతకాలంగా ఫామ్‌లేక ఇబ్బంది పడ్డ హిట్‌మ్యాన్ కు ఇంగ్లండ్ పై శతకం భారీ ఉపశమనం అని చెప్పాలి. అందులోనూ త్వరలోనే జరగనున్న కీలకమైన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కెప్టెన్ తిరిగి గాడిలో పడడంతో అభిమానుల ఆనందానికి అవధుల్లేవు. ఇక భారత్, ఇంగ్లండ్ మూడు వన్డేల సిరీస్ విషయానికి వస్తే... ఇప్పటికే రెండు మ్యాచ్ లు జరగగా, ఈ రెండింటిలోనూ ఆతిథ్య భారతే గెలిచింది. 2-0తో సిరీస్‌ను కూడా కైవసం చేసుకుంది. దాంతో రేపు (బుధవారం) అహ్మదాబాద్ వేదికగా జరిగే మూడో వన్డే నామమాత్రంగా మారింది. అయితే, ఈ మ్యాచ్ లో కూడా గెలిచి క్లీన్ స్వీప్ చేయాలని భారత్ చూస్తూంటే.. ఆఖరి మ్యాచ్ లోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని ఇంగ్లీష్ జట్టు భావిస్తోంది.

# అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్

**అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు.**

**ప్రజలకు కష్టం వస్తే బీఆర్ఎస్ నాయకుల గులాబీ దండు ఏడాది కాలంగా వారికి అండగా ఉందని స్పష్టం**

**హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం**

హైదరాబాద్, ఫిబ్రవరి 11: తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 తర్వాత ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని ఆయన గుర్తు చేశారు. పువ్వాడ అజయ్ లాంటి ఉత్సాహవంతమైన నాయకుడు ఓడిపోవడం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఓటమి పాలైనా కూడా ప్రజలకు కష్టం వస్తే బీఆర్ఎస్ నాయకుల గులాబీ దండు ఏడాది కాలంగా వారికి అండగా ఉందని స్పష్టం చేశారు. మ్మంలో వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చాడన్నారు. ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎంతో కలిసి ముగ్గురు మంత్రులు ఉన్నారని.. కానీ వరదల సమయంలో వాళ్ల వల్ల ఒక్క పైసా కూడా ఉపయోగం లేదని కేటీఆర్ పెదవి విరిచారు. ఒక కుటుంబం వరద నీటిలో చిక్కుకుంటే కనీసం హెలికాప్టర్ తెప్పించి.. వారిని కాపాడాలన్న సోయి సైతం ఈ మంత్రులకు లేదని ఆయన పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యేల బర్త్ డేలు.. ఇతర పనికి మాలిన పనులకు మాత్రం మంత్రులు హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద తగ్గు ముఖం పట్టిన తర్వాతే.. ఖమ్మంలో మంత్రులు పర్యటించారన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి సైతం ఓపెన్ టాప్ జీపులో



చేతులు ఊపుతూ.. కాలు కింద పెట్టకుండా అటు ఇటు తిరిగి వెళ్లిపోయాడని వ్యంగ్యంగా అన్నారు.

### పీజీ మెడికల్ సీట్లలో స్థానికత కోటా విచారణకు అనుమతించిన సుప్రీంకోర్టు

ప్రజలు తిడుతున్న తిట్లు వింటే పౌరుషమున్న ఎవరైనా బకెట్ నీళ్లలో దూకి చచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కానీ రేవంత్ రెడ్డికి రోషం లేదు కాబట్టి అన్ని దులుపుకొని తిరుగుతున్నాడన్నారు. మా స్కూటీ ఏమైందని కాలేజీ పిల్లలు కూడా పోస్ట్ కార్డు ఉద్యమం మొదలుపెట్టారని చెప్పారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోస పోయామని అనుకోని వర్గం ఏది ఈ రాష్ట్రంలోనే లేదని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయే సరికి ఎంతో నష్టపోయామన్న భావనలో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ ఉన్నారన్నారు.

### వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం

ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని పనులతో పాటు తెలంగాణలోని ప్రతి పని కాంట్రాక్టు కూడా ఇవ్వాళ ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుంది. డిప్యూటీ సీఎం 30 శాతం కమిషన్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యే చెప్తున్నారని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ కాలేదని చెప్తుంటే.. సీఎం మాత్రం మొత్తం రుణ మాఫీ అయిందంటారని కేటీఆర్ వ్యంగ్యంగా ఆరోపించారు. మంత్రులకి, ముఖ్యమంత్రికి శృతి లేదన్నారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలైందని చెప్పారు. బీసీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, సబ్ ప్లాన్ అమలు చేస్తామని, లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని, ఐదు వందల శాతం బీసీ జనాభానను తగ్గించిందని మండిపడ్డారు. కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 51.5 శాతం ఉంటే రేవంత్ చేసిన కుల గణన సర్వేలో మాత్రం ఐదున్నర శాతం తగ్గించి 46% కి బీసీ జనాభాను చూపిస్తుందని మండిపడ్డారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా.. విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నప్పటికీ, ప్రజా సమస్యల మీద రేవంత్ రెడ్డితో కొట్లాడామని.. భవిష్యత్తులో సైతం కొట్లాడుతామని ఈ సంద్భంగా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హనీమూన్ టైం అయిపోయిందని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్న ఓ మంత్రిని తులం బంగారం ఏమైందని మహిళలు ప్రశ్నించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే తాను త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తానని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

# దక్షిణ చైనా సముద్ర వివాదంలో, ఫిలిప్పీన్స్ బీజింగ్ యొక్క నిర్ణయాన్ని పరీక్షించింది

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మార్కోస్ కూడా దౌత్యపరమైన దాడిని కొనసాగించారు, కెనడా, జర్మనీ, భారతదేశం మరియు జపాన్ వంటి దేశాల నుండి ఫిలిప్పీన్స్ స్థానానికి మద్దతు ప్రకటనలు పొందారు.జూన్ 17, 2024న తీసిన హ్యాండ్‌అవుట్ వీడియో నుండి ఈ ఫ్రేమ్ గ్రాబ్ ఫిలిప్పీన్స్ పబ్లిక్ అఫైర్స్ ఆఫీస్ యొక్క సాయుధ దళాల ద్వారా జూన్ 19న విడుదల చేయబడింది, ఇది రెండు చైనా తీర రక్షక నౌకల మధ్య ఫిలిప్పీన్ రిజిడ్ హల్ ఇన్‌ఫ్లేటబుల్ బోట్ (%=ుxదీ) (జ%) యొక్క వైమానిక వీక్షణను చూపుతుంది. దక్షిణ చైనా సముద్రంలో రెండవ థామస్ షోల్ వద్ద జరిగిన సంఘటనలో. ఫిలిప్పీన్స్ మిలటరీ జూన్ 19న దక్షిణ చైనా సముద్రంలో ఈ వారం జరిగిన హింసాత్మక ఘర్షణలో ఫిలిపినో నావికాదళం పడవలను చైనీస్ కోస్ట్ గార్డ్ ఢీకొట్టి ఎక్కిందని, దీనిలో ఫిలిప్పీన్స్ నావికుడు బొటనవేలు కోల్పోయాడు. చైనా తన చర్యలను సమర్థించుకుంది, దాని విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఫిలిపినో సిబ్బందిపై "ప్రత్యక్ష చర్యలు" తీసుకోలేదని పేర్కొంది. ఈ ఫ్రేమ్ హ్యాండ్‌అవుట్ వీడియో నుండి జూన్ 17, 2024న తీసినది మరియు జూన్‌లో ఫిలిప్పీన్స్ పబ్లిక్ అఫైర్స్ ఆఫీస్ యొక్క సాయుధ దళాలచే విడుదల చేయబడింది. 19 దక్షిణ చైనా సముద్రంలో సెకండ్ థామస్ షోల్ వద్ద జరిగిన సంఘటనలో రెండు చైనా తీర రక్షక నౌకల మధ్య ఫిలిప్పైన్ రిజిడ్ హల్ ఇన్‌ఫ్లేటబుల్ బోట్ (%=ుxదీ) (జ%) యొక్క వైమానిక వీక్షణను చూపుతుంది. ఫిలిప్పీన్స్ మిలటరీ జూన్ 19న దక్షిణ చైనా సముద్రంలో ఈ వారం జరిగిన హింసాత్మక ఘర్షణలో ఫిలిపినో నావికాదళం పడవలను చైనీస్ కోస్ట్ గార్డ్ ఢీకొట్టి ఎక్కిందని, దీనిలో ఫిలిప్పీన్స్ నావికుడు బొటనవేలు కోల్పోయాడు. చైనా తన చర్యలను సమర్థించుకుంది, దాని విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం ఫిలిపినో సిబ్బందిపై "ప్రత్యక్ష చర్యలు" తీసుకోలేదని పేర్కొంది.గత సంవత్సరం ఫిబ్రవరిలో అధ్యక్ష పరిస్థితి గదిలో హడల్, సీనియర్ ఫిలిప్పీన్స్ అధికారులు పూర్తి ఎంపికను ఎదుర్కొన్నారు. రెండ్రోజుల క్రితం వివాదాస్పద జలాల్లో ఫిలిప్పీన్స్ ఓడపై చైనా చూపిన మిలిటరీ-గ్రేడ్ లేజర్ ఫొటోలను కోస్ట్ గార్డు అధికారులు చూపుతుండగా మిలిటరీ మరియు ఇంటెలిజెన్స్ నాయకులు వీక్షించారు. ఎడ్వర్డో అనో, జాతీయ భద్రతా సలహాదారు మరియు దక్షిణ చైనా సముద్రం ఛైర్మన్ టాస్క్‌ఫోర్స్, చిత్రాలను విడుదల చేసి బీజింగ్ యొక్క ఆగ్రహానికి గురి చేయాలా లేదా అతని పెద్ద పొరుగువారిని తీవ్రతరం చేయడం మానుకోవాలా అని నిర్ణయించుకోవాలి. వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనీస్ నౌక, ఫిలిప్పీన్స్ సరఫరా నౌక ఢీకొన్న విషయం "ప్రజలు తెలుసుకోవలసిన అవసరం ఉంది" అని రిటైర్డ్ జనరల్ అధికారులకు చెప్పారు. "ఫోటోగ్రాఫ్‌లను ప్రచురించండి." దక్షిణ చైనా సముద్రంలో తీవ్రమవుతున్న ప్రాదేశిక వివాదాన్ని ఎత్తిచూపేందుకు మనీలా ప్రచార పర్వాన్ని ప్రారంభించినందున గతంలో వెల్లడించని సమావేశం ఒక కీలక ఘట్టాన్ని గుర్తించింది, ఇక్కడ నౌకలు దూసుకెళ్లడం, నీటి ఫిరంగులను ఉపయోగించడం మరియు దౌత్యపరమైన నిరసనలు ఉద్రిక్తతలను తీవ్రంగా పెంచాయి." టర్నింగ్ పాయింట్ మరియు పారదర్శకత విధానం యొక్క పుట్టుక, "అని సమావేశానికి హాజరైన మరియు మార్పిడిని వివరించిన జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జోనాథన్ మలయా రాయిటర్స్‌తో అన్నారు. "చివరికి బీజింగ్ యొక్క కీర్తి, ప్రతిష్ట మరియు స్థితికి తీవ్రమైన ఖర్చులు విధించడం లక్ష్యం." కోస్ట్‌గార్డ్‌ను ఉపయోగించడం ద్వారా మరియు విదేశీ జర్నలిస్టులను మిషన్‌లలో పొందుపరచడం ద్వారా వారు సాధించుకున్న వివాదాన్ని "నాగరికీకరణ మరియు అంతర్జాతీయం" చేయాలని అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్ అధికారులను ఆదేశించారని శ్రీ మలయా చెప్పారు. "ఇది ఫిలిప్పీన్స్‌కు అంతర్జాతీయ మద్దతును పెంపొందించడంలో ముఖ్యమైన అంశంగా మారింది, ఎందుకంటే మా ప్రేక్షకులు కూడా విదేశీ ప్రభుత్వాలు," అని ఆయన జోడించారు. ఫిలిప్పీన్స్ పాలసీ స్విచ్ మరియు దాని చిక్కుల యొక్క ఈ ఖాతా 20 ఫిలిప్పీన్స్ మరియు చైనీస్ అధికారులు, ప్రాంతీయ దౌత్యవేత్తలతో ఇంటర్వ్యూలపై ఆధారపడింది. మరియు విశ్లేషకులు. యు.ఎస్‌తో మనీలా యొక్క లోతైన సైనిక కూటమితో కలిపి చైనా చర్యలను



ప్రచారం చేయడం, సముద్రంలో విషయాలను తీవ్రతరం చేసే బీజింగ్ సామర్థ్యాన్ని నిరోధించిందని, అయితే చైనా ఆర్థిక ప్రతీకారం మరియు యుఎస్ ప్రమేయం యొక్క ప్రమాదాలను పెంచిందని వారు చెప్పారు. ఫిబ్రవరి 2023 సమావేశం %వీతీ%. మార్కోస్ ఫిలిప్పీన్స్‌లోని మరో నాలుగు సైనిక స్థావరాలకు %ఖ.ూ%. యాక్సెస్‌ను మంజూరు చేసిన కొన్ని రోజుల తర్వాత జరిగింది, అతని పూర్వీకుడు రోడ్రిగో డ్యుటెర్టే ఆధ్వర్యంలో దెబ్బతిన్న రక్షణ సంబంధాలను పునరుజ్జీవింపజేసారు. రక్షణ ఒప్పందం మరియు చైనీస్ మరియు యుఎస్ బలగాల మధ్య సైనిక ఘర్షణ జరిగే ప్రమాదం ఉంది" అని సింగపూర్‌లోని యూసోఫ్ ఇషాక్ ఐసియాస్ ఇన్‌స్టిట్యూట్‌లో సెక్యూరిటీ స్కాలర్ ఇయాన్ స్టోరీ అన్నారు. కొత్త చైనా నియమాలు దక్షిణ చైనా సముద్రంలో విదేశీయులను నిర్బంధించడానికి అనుమతిస్తాయి. కెనడా, జర్మనీ, భారతదేశం మరియు జపాన్ వంటి దేశాల నుండి ఫిలిప్పీన్స్ స్థానానికి మద్దతు ప్రకటనలను పొందడం ద్వారా మార్కోస్ దౌత్యపరమైన దాడిని కూడా అనుసరించాడు. దక్షిణ చైనా సముద్రంలో చమురు మరియు గ్యాస్ సమృద్ధిగా ఉన్నాయి. దీని ద్వారా ఏటా దాదాపు %వి%3 ట్రిలియన్ల వాణిజ్యం జరుగుతుంది. తైవాన్‌పై యుద్ధంలో ఫిలిప్పీన్స్ స్థావరాలకు %ఖ.ూ%. యాక్సెస్ ముఖ్యమైనదని నిరూపించవచ్చు. 2016లో అంతర్జాతీయ ట్రిబ్యునల్ ద్వారా సముద్రంలో ఎక్కువ భాగం క్లెయిమ్‌లను చెల్లుబాటు చేయని చైనా, ఫిలిప్పైన్ నౌకలు వివాదాస్పద షోల్స్ చుట్టూ ఉన్న జలాల్లోకి అక్రమంగా చొరబడుతున్నాయని పేర్కొంది. పరిస్థితిని తప్పుగా అంచనా వేయకుండా జూన్ 2022లో పదవీ బాధ్యతలు స్వీకరించిన మిస్టర్ మార్కోస్‌ను హెచ్చరించింది." ఇది బ్రింక్‌మాన్‌షిప్, పేకాట" అని ఫిలిప్పైన్ న్యాయ విద్వాంసుడు జే బాటోంగ్‌బాకల్ అన్నారు. "బ్రింక్‌మ్యాన్‌షిప్ విషయాలను తీసుకువెళుతోంది.అంచు, తన నాడిని ఎవరు కోల్పోతారో చూడడానికి ప్రయత్నిస్తున్నారు. పోకర్ అనేది బ్లఫింగ్ మరియు మోసం యొక్క గేమ్ - ఒకరు ఒకే సమయంలో రెండింటినీ చేయవచ్చు."రాయిటర్స్ ప్రశ్నలకు సమాధానంగా, చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ, ఫిలిప్పీన్స్ "చైనా యొక్క ప్రాదేశిక సార్వభౌమాధికారం మరియు సముద్ర హక్కులను ఉల్లంఘించే ప్రయత్నంలో సముద్రంలో రెచ్చగొట్టే చర్యలతో" ఉద్రిక్తతలను రేకెత్తిస్తోంది. సంభాషణ ద్వారా. ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మార్కోస్ మాట్లాడుతూ ఆ దేశం రక్షణ సహకారంపై భారత్‌తో 'మరింత దృఢమైన సహకారాన్ని' కొనసాగిస్తుందని చెప్పారు. చైనా యొక్క "అంతర్జాతీయ చట్టాలను నిర్లక్ష్యం చేయడం" మరియు ఫిలిప్పీన్స్ సేవా సభ్యులను ప్రమాదంలో పడేసే చర్యలపై ఎక్కువ దృష్టిని ఆకర్షించడంలో మనీలా యొక్క పారదర్శకత చొరవ విజయవంతమైందని యుఎస్ స్టేట్ డిపార్ట్‌మెంట్ ప్రతినిధి అన్నారు. %ఖ.ూ%. సైనిక ప్రమేయం యొక్క ప్రమాదంపై ప్రతినిధి వ్యాఖ్యానించలేదు, అయితే చైనా నుండి ఆర్థిక బలవంతం ఎదురైతే %ఖ.ూ%. ఫిలిప్పీన్స్‌కు మద్దతు ఇస్తుందని చెప్పారు. ఈ వివాదం స్కార్‌బరో షోల్ మరియు రెండవ థామస్ షోల్‌పై ఉంది, ఇక్కడ ఫిలిప్పీన్ నౌకాదళం తుప్పుపట్టిన యుద్ధనౌక %దీూౌ% సియెర్రా మాడ్రేను నిర్వహిస్తోంది. , మనీలా సార్వభౌమాధికార వాదనలను బలపరిచేందుకు ఇది 1999లో తీరానికి చేరుకుంది. దానిపై ఒక చిన్న సిబ్బంది ఉన్నారు. చైనీస్ నౌకలు ఫిలిప్పైన్ నౌకలను చుట్టుముట్టడం మరియు నీటి ఫిరంగులను కాల్చడం ద్వారా మార్చిలో పడవ యొక్క విండ్‌షీల్డ్‌ను పగలగొట్టి, దాని సిబ్బందికి గాయాలయ్యాయి. మనీలా సంఘటన యొక్క ఫుటేజీని విడుదల చేసిందిబీ చట్టబద్ధంగా, వృత్తిపరంగా తాము పనిచేశామని చైనా పేర్కొంది. ఫిబ్రవరిలో, ఫిలిప్పీన్ నౌకలు చైనీస్ సహచరులు స్కార్‌బరో షోల్‌కి ప్రవేశ ద్వారం మీద అడ్డంకిని ఉంచినట్లు రికార్డ్ చేశాయి. ఈ వారం, సెకండ్ థామస్ షోల్ దగ్గర తమ నౌకలు ఢీకొన్న ఘటనపై ఇరు పక్షాలు ఆరోపణలు వచ్చాయి. యుఎస్, ఆస్ట్రేలియన్ మరియు ఫిలిప్పీన్ దళాలు వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో యుద్ధ కసరత్తుల సమయంలో ఓడను ముంచాయి, ఫిలిప్పీన్ కోస్ట్ గార్డ్ ప్రతినిధి జే టరియెలా చైనా అధికారులను మరియు ప్రభుత్వ మీడియాను %శ% లో నిందించారు, కొన్నిసార్లు సముద్ర ఘర్షణల డ్రోన్ ఫుటేజీని పోస్ట్ చేస్తారు. "నేను ఏదైనా తప్పు చేస్తుంటే, నేను మూసివేయబడి ఉండేవాడిని," అని అతను చెప్పాడు. %వీతీ%. సంఘటనలు పెరుగుతున్నప్పటికీ, చైనా దురాక్రమణ పరిమితి మారనప్పటికీ, మనీలాకు మద్దతు ఇవ్వడం ద్వారా పారదర్శకత డ్రైవ్ పని చేసిందని టారియెలా చెప్పారు. ," అని అతను చెప్పాడు. ఫిలిప్పీన్స్ రీసప్లై మిషన్ల సమయంలో రెండవ థామస్ షోల్ చుట్టూ ఉన్న చైనీస్ నౌకల సంఖ్య 2021లో సగటున ఒకే ఓడ నుండి 2023లో దాదాపు 14కి పెరిగింది, సెంటర్ ఫర్ స్ట్రాటజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ జనవరిలో తెలిపింది. గత నెల, ఫిలిప్పీన్స్ అధికారుల ప్రకారం, చైనా యొక్క కోస్ట్ గార్డ్ సియెర్రా మాడ్రే నుండి మీటర్ల దూరంలోకి వచ్చి అక్కడ ఉంచిన దళాలకు గాలిలో పడిపోయిన సామాగ్రిని స్వాధీనం చేసుకుంది. చైనా, దాని నౌకాదళం సమీపంలో గస్తీ తిరుగుతూ, ఫిలిపినో సైనికులు తమ తీర రక్షక దళం వైపు తుపాకులు గురిపెట్టారని చెప్పారుబీ మనీలా వారు తమ ఆయుధాలను కలిగి ఉన్నారని చెప్పారు. ప్రాణాంతకమైన ప్రమాదం బహిరంగ శత్రుత్వానికి దారితీస్తుందని ఫిలిప్పీన్ అధికారులు భయపడుతున్నారని చెప్పారు." ఇది రాత్రిపూట మనలో చాలా మందిని మేల్కొని ఉంచుతుంది," అని వాషింగ్టన్‌లోని ఫిలిప్పీన్స్ రాయబారి జోస్ మాన్యుయెల్ రోముల్డెజ్ రాయిటర్స్‌తో చెప్పారు. మనీలా కూడా సుదీర్ఘమైన చైనీస్ కస్టమ్స్ తనిఖీలు చైనీస్ రేవుల్లో ఫిలిప్పైన్ అరటిపండ్లు కుళ్ళిపోయేలా చేసినపుడు, దాదాపు దశాబ్దం క్రితం ఎదుర్కొన్న ఆర్థిక ఒత్తిడిని నివారించాలని కోరుతోంది. 2023లో ఫిలిప్పీన్స్‌లో రెండవ అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉన్న దక్షిణ చైనా సముద్రంలో చైనా దౌత్యవేత్తలను బహిష్కరించాలని ఫిలిప్పీన్స్ పిలుపునిచ్చింది. ఫిలిప్పీన్స్ దిగుమతులలో చైనా అగ్రస్థానంలో ఉంది, ప్రధానంగా శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తులు మరియు ఎలక్ట్రానిక్స్. %వీతీ%. "సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మన ఆర్థిక కార్యకలాపాలను కొనసాగించడం విలువను చైనా చూస్తుందని" మనీలా ఆశిస్తున్నట్లు రోముల్డెజ్ చెప్పారు. ఫిలిప్పీన్స్ విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రవేత్త ఎడ్సెల్ జాన్ ఇబార్రా మాట్లాడుతూ, మిస్టర్ మార్కోస్ చైనాను "కఠినమైన విధానంగా రెచ్చగొట్టే ప్రమాదం ఉంది." ", నాన్-టారిఫ్ అడ్డంకులు మరియు పర్యాటక పరిమితులు వంటివి. 60 రోజుల పాటు ఎలాంటి విచారణ లేకుండానే విదేశీయులను తమ కోస్ట్‌గార్డు నిర్బంధించవచ్చని చైనా మేలో ప్రకటించిన మార్పులను ఆయన ఎత్తిచూపారు.మనీలా యొక్క ప్రచారం యొక్క తీవ్రత దాని పొరుగువారిని ఆశ్చర్యపరిచింది. బీజింగ్‌తో సముద్ర వివాదాలను కలిగి ఉన్న వియత్నాం మరియు మలేషియా, చైనాతో తమ వాగ్వివాదాల నుండి విడుదల చేసే వాటి గురించి మరింత జాగ్రత్తగా ఉన్నాయి. ఫిలిప్పీన్స్ వివాదాస్పద అటోల్‌కు ఓడలను పంపుతుంది, అక్కడ చైనా 'కృత్రిమ ద్వీపం' నిర్మిస్తోంది, "మేమంతా దీనిని చూస్తున్నాము మరియు మనలో ఒకరు మాట్లాడుకుంటున్నాము," అని పేరు చెప్పడానికి అధికారం లేని ఒక ఆసియా దౌత్యవేత్త అన్నారు. "ఘర్షణ సమయంలో బీజింగ్‌కు వ్యతిరేకంగా ఫిలిప్పీన్స్ కొత్త వ్యూహాన్ని రూపొందించింది." %వీతీ%. మార్కోస్ డిసెంబరులో చైనాతో దౌత్యం ఏమీ సాధించలేదని, ఆగ్నేయాసియా "ఒక నమూనా మార్పుతో ముందుకు రావాలని" పిలుపునిచ్చాడు. చైనా యొక్క ప్రభుత్వ మీడియా పారదర్శకతతో చికాకును వ్యక్తం చేసింది. ఫిలిప్పీన్స్ "అంతర్జాతీయ ప్రజల అభిప్రాయాలను మోసగించడానికి బాధితురాలిని పోషిస్తోంది. ", రాష్ట్ర-మద్దతుగల గ్లోబల్ టైమ్స్ మేలో ఒక ఆప్-ఎడ్‌లో పేర్కొంది. మనీలా యొక్క విధానంలో కీలకమైన అంశం.కూటమిని పటిష్టం చేయడం. బోట్‌తమ రక్షణ ఒప్పందం తీర రక్షక దళాన్ని కూడా కవర్ చేస్తుందని %ష్ట% దేశాలు గత ఏడాది మేలో స్పష్టం చేశాయి. ఏప్రిల్‌లో,మార్కోస్ తన . మరియు జపాన్ సహచరులతో అపూర్వమైన శిఖరాగ్ర సమావేశంలో పాల్గొన్నారు. చైనా బిల్డ్-అప్ తర్వాత ఫిలిప్పీన్స్ కోస్ట్ గార్డ్ పోస్ట్‌ను తెరిచింది, ఆ నెలలో యుఎస్-చైనా చర్చలలో పాల్గొన్న యుఎస్ అధికారి, చైనా అధికారులు మూసి తలుపుల వెనుక ఈ దౌత్యపరమైన పురోగతుల గురించి ఫిర్యాదు చేశారని, బీజింగ్ "స్క్వీజ్‌ని అనుభవిస్తోందని" అన్నారు. కొందరు చైనీస్ పండితులు, ఝూ డాజియోంగ్ వంటివారు , పెకింగ్ యూనివర్శిటీ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్‌లో, పరి స్థితి ప్రతిష్టంభనలో ఉందని మరియు రెండవ థామస్ షోల్ వంటి ఫ్లాష్ పాయింట్‌ల వద్ద చైనా "ముఖ్యంగా రియాక్టివ్"గా కొనసాగుతుందని చెప్పారు." ఫిలిప్పీన్స్ చర్యకు ప్రతిస్పందించడం ద్వారా, వారు దానిని కొనసాగించాలని నేను భావిస్తున్నాను. ఈ షోల్ వివాదంలో ఉందని సందేశం" అని అతను చెప్పాడు.

## ఓదార్పు మరియు ఆశ్రయం కోసం సరిహద్దులు దాటి



**తగిన చట్టం కోసం పిచ్**

ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన శరణార్థులకు ఓదార్పు మరియు ఆశ్రయం కల్పించడంలో మన అద్భుతమైన చరిత్ర ఉన్నప్పటికీ, %ఖచీ% శరణార్థుల సదస్సులో (ఆతిథ్య దేశాల బాధ్యతలతో పాటు శరణార్థులు మరియు శరణార్థుల హక్కులను వివరించే) భారతదేశం సంతకం చేయకపోవడం విడ్డూరం. దాని 1967 ప్రోటోకాల్. అలాగే మన దేశానికి దేశీయ ఆశ్రయం ఫ్రేమ్‌వర్క్ లేదు. అయితే, మన చరిత్రతో పాటు, శరణార్థుల హక్కులు, మన ప్రస్తుత చర్యలు మరియు చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్ లేకపోవడం వంటి సమస్యలపై ప్రపంచ కవాతును మనం నడిపించాలి, మన వారసత్వానికి ఎటువంటి క్రెడిట్ లేదు, ప్రపంచం దృష్టిలో మనల్ని సిగ్గుపడేలా చేస్తుంది మరియు సరిపోలడం లేదు. మా నక్షత్ర గత ట్రాక్ రికార్డ్.ఈ లోపాలను పరిష్కరించడానికి నేను ఫిబ్రవరి 2022లో, శరణార్థి మరియు ఆశ్రయం చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని కోరుతూ లోక్‌సభలో ఒక ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టాను. నా బిల్లు శరణార్థులు మరియు శరణార్థులను గుర్తించడానికి సమగ్ర ప్రమాణాలను నిర్దేశించింది మరియు అటువంటి హోదా నుండి వచ్చే నిర్దిష్ట హక్కులు మరియు విధులను నిర్దేశించింది. శరణార్థుల చట్టం యొక్క మూలస్తంభమైన నాన్-ఫూల్‌మెంట్ అనే అంతర్జాతీయ చట్టపరమైన సూత్రాన్ని గౌరవించడంలో మా ప్రభుత్వం విఫలమైనందున ఈ చట్టం ప్రతిపాదించబడింది - ఏ దేశం కూడా ఒక వ్యక్తిని హింసకు గురిచేసే ప్రదేశానికి పంపకూడదని పేర్కొంది - మరియు అంతకంటే ఎక్కువ, దాని ద్రోహం అపరిచితులకు ఆశ్రయం కల్పించే భారతదేశం యొక్క తప్పుపట్టలేని సంప్రదాయం.

శరణార్థుల సమస్యలు అంతర్జాతీయ సహకారాన్ని కోరుతున్నాయి మరియు భారతదేశం 'మానవత్వానికి ఇంకా పెద్ద కారణాన్ని' అందజేసే తన ఇమేజ్‌కి అనుగుణంగా జీవించాల్సిన అవసరం ఉంది.'చరిత్రలో అత్యంత భయంకరమైన శరణార్థుల సంక్షోభం నేపథ్యంలో స్వాతంత్ర్యం పొందిన దేశంగా, శరణార్థులకు ఎదురయ్యే ప్రమాదాల గురించి మనందరికీ బాగా తెలుసు"చరిత్రలో అత్యంత భయంకరమైన శరణార్థుల సంక్షోభం నేపథ్యంలో స్వాతంత్ర్యం పొందిన దేశంగా, శరణార్థులకు ఎదురయ్యే ప్రమాదాల గురించి మనందరికీ బాగా తెలుసు' నేడు, ప్రపంచంలో 43.4 మిలియన్లకు పైగా శరణార్థులు ఉన్నారు మరియు ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో ఘర్షణలు చెలరేగడంతో, ఈ సంఖ్య పెరుగుతోంది. కానీ అది పెరిగేకొద్దీ, మనం ఈ వ్యక్తులను గణాంకాల సంకలనంలో బొమ్మలుగా పరిగణించే ప్రమాదం ఉంది మరియు అవసరాలు, భయాలు, ఆశలు మరియు కోరికలు ఉన్న మనుషులుగా కాదు. ఇంకా ఇది ఖచ్చితంగా, అవి ఏమిటి. మరియు ప్రపంచ శరణార్థుల దినోత్సవం (జూన్ 20) అనేది ఆ మానవులందరి గురించి ఆలోచించడానికి ఒక భయంకరమైన సందర్భం - కలలు మరియు కోరికలు, నవ్వు మరియు ఆనందంతో కుటుంబాలు ఎడతెగని వారసత్వం - ఎవరి జీవితాలు నిర్మూలించబడ్డాయి, అన్ని ధ్వంసమైన గృహాలు మరియు అన్నింటికీ ప్రమాదంలో ఉన్న ఆ భవిష్యత్తులు. అయితే ఇది సురక్షితమైన స్వర్గధామాలను మంజూరు చేయడం, ఆశ్రయం కల్పించడం, శరణార్థులకు రక్షణ కల్పించడం మరియు కనుగొనబడిన పరిష్కారాల గురించి ఆలోచించే సందర్భం.

### ప్రపంచ శరణార్థుల దినోత్సవం

రోహింగ్యా శరణార్థుల అదృశ్య బాధ,టిబెటన్లకు దశాబ్దాల అనిశ్చితి,ఈ విషాదకరమైన రోజును స్మరించుకోవడానికి భారతదేశం సిద్ధంగా ఉంది. చరిత్ర, అన్ని తరువాత, మా వైపు ఉంది. బాబిలోనియన్లు మరియు రోమన్లు ??తమ జెరూసలేం ఆలయాన్ని కూల్చివేసిన తర్వాత క్రీస్తుకు శతాబ్దాల ముందు భారతదేశానికి పారిపోయిన యూదుల నుండి, పర్షియాలో ఇస్లామిక్ హింస నుండి పారిపోతున్న జొరాస్ట్రియన్ల వరకు, తూర్పు బెంగాలీల వరకు - ఆశ్రయం మంజూరు చేసిన మా రికార్డు సహస్రాబ్దాల నాటిది. నేపాలీలు, ఆఫ్ఘన్లు మరియు రోహింగ్యాల ప్రవాహాలతో పాటు ఇటీవలి సంవత్సరాలలో బంగ్లాదేశ్‌గా మారిన టిబెటన్లు మరియు శ్రీలంక తమిళులను విముక్తి చేస్తూ, 1971లో పాకిస్తాన్‌తో యుద్ధం చేశాము. చరిత్రలో అత్యంత భయంకరమైన శరణార్థుల సంక్షోభం నేపథ్యంలో స్వాతంత్ర్యం పొందిన దేశంగా, 13 మిలియన్ల నుండి 15 మిలియన్ల మంది ప్రజలు భారతదేశం మరియు పాకిస్తాన్ మధ్య తాజాగా సృష్టించబడిన సరిహద్దులను దాటినప్పుడు, శరణార్థులకు ఎదురయ్యే ప్రమాదాల గురించి మనందరికీ తెలుసు, మరియు పర్యవసానంగా వారి జీవితాలను పునర్నిర్మించడంలో వారికి సహాయం చేయాల్సిన అవసరం ఉంది.

### భారతదేశానికి శరణార్థులు మరియు ఆశ్రయం చట్టం అవసరం

ఆశ్రయం బిల్లు, 2021 పేరుతో, మన ప్రభుత్వం మయన్మార్‌కు రెండు బ్యాచ్‌ల రోహింగ్యా శరణార్థులను బహిష్కరించిన నేపథ్యంలో వారు పారిపోయిన దేశంలో హింసకు గురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ. అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఈ "రిఫౌల్‌మెంట్" చర్యను నిర్వహించడంలో, మా ప్రభుత్వం మతపరమైన దురభిమానం (శరణార్థులు ముస్లింలు) మరియు అసహనం రెండింటినీ బహిర్గతం చేసింది. వాస్తవానికి, 2017లో, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ రోహింగ్యాలను "అక్రమ వలసదారులు"గా వర్గీకరిస్తూ ఒక సర్క్యులర్‌ను జారీ చేసింది, ఇది వారిని భారతదేశం అంతటా నిర్బంధ కేంద్రాలలోకి తరలించడానికి దారితీసింది, అక్కడ వారు తమ కుటుంబాలతో కమ్యూనికేట్ చేయలేక మరియు వారితో కమ్యూనికేట్ చేయలేక దయనీయమైన పరిస్థితులలో కొట్టుమిట్టాడుతున్నారు. వైద్య సదుపాయాలు, ఆహారం, పారిశుద్ధ్యం మరియు నీటి సరఫరా - వారిని బహిష్కరించే వరకు. ఆగస్టు 2023 నాటికి, భారతదేశం అంతటా 700 మంది రోహింగ్యాలు నిర్బంధంలో ఉన్నారు.అరుణాచల్ ప్రదేశ్‌లోని చక్మాలు మరియు మిజోరంలోని మయన్మారీస్‌లకు కూడా ప్రభుత్వం ఆదరణ రహితంగా ఉంది. అధికారుల ఇటువంటి ఏకపక్ష ప్రవర్తనకు స్వస్తి చెప్పాలని నా బిల్లు కోరింది. ఇది విదేశీయులందరికీ - వారి జాతీయత, జాతి లేదా మతంతో సంబంధం లేకుండా - కోరుకునే హక్కును కల్పించింది.భారతదేశంలో ఆశ్రయం. అటువంటి దరఖాస్తులన్నింటినీ సమీక్షించి, నిర్ణయం తీసుకోవడానికి ఆశ్రయం కోసం జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా కోరింది. నాన్ రీఫౌల్మెంట్ సూత్రాన్ని ఎటువంటి మినహాయింపులు లేకుండా గట్టిగా ధృవీకరిస్తూ, నేను మినహాయింపు, బహిష్కరణ మరియు శరణార్థి హోదాను రద్దు చేయడానికి కారణాలను పేర్కొన్నాను, తద్వారా ప్రభుత్వ సార్వభౌమ అధికారాన్ని గౌరవిస్తూ దాని విచక్షణను పరిమితం చేసాను.

## చైనా ఒత్తిడికి ద్వీపం తలొగ్గదని తైవాన్ అధ్యక్షుడు చెప్పారు

**బీజింగ్ "తైవాన్ స్వాతంత్ర్యం' రెచ్చగొట్టడం కొనసాగినంత కాలం సైనిక ఒత్తిడి కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసింది**



తైవాన్ ప్రెసిడెంట్ లై చింగ్-టే జూన్ 19, 2024న తైవాన్‌లోని తైపీలో తన మొదటి నెల కార్యాలయాన్ని గుర్తుచేసుకోవడానికి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.స్వయంపాలిత ద్వీపాన్ని బలవంతంగా లొంగదీసుకోవడానికి చైనా ప్రయత్నిస్తోందని, అయితే ఒత్తిడికి తలొగ్గబోదని తైవాన్ అధ్యక్షుడు లై చింగ్-తే బుధవారం అన్నారు.తైవాన్‌ను చైనా తన భూభాగంలో భాగంగా పేర్కొంటోంది మరియు బీజింగ్ నియంత్రణలోకి తీసుకురావడానికి బలప్రయోగాన్ని ఎప్పటికీ వదులుకోబోమని చెప్పింది.ఇటీవలి సంవత్సరాలలో, బీజింగ్ తైపీ ప్రభుత్వంపై సైనిక మరియు రాజకీయ ఒత్తిడిని పెంచింది, మిస్టర్ లై ప్రారంభోత్సవం జరిగిన మూడు రోజుల తర్వాత, చైనా ద్వీపం చుట్టూ యుద్ధ క్రీడలను నిర్వహించినప్పుడు తాజా శక్తి ప్రదర్శన వచ్చింది.తన కార్యాలయంలో మొదటి నెల పూర్తయిన సందర్భంగా బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో %వీతీ%. లై ఇలా అన్నారు: "తైవాన్‌ను స్వాధీనం చేసుకోవడం పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా యొక్క జాతీయ విధానం"."సైనిక బలంతో పాటు, వారు తైవాన్‌ను బలవంతంగా లొంగదీసుకోవడానికి సాంప్రదాయేతర బలవంతపు పద్ధతులను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు," అని అతను చెప్పాడు."అయితే, తైవాన్ ఒత్తిడికి తలొగ్గదు. తైవాన్ ప్రజలు జాతీయ సార్వభౌమత్వాన్ని దృఢంగా పరిరక్షిస్తారు మరియు ప్రజాస్వామ్య మరియు స్వేచ్ఛా రాజ్యాంగ జీవన విధానాన్ని సమర్థిస్తారు."మిస్టర్ లై యొక్క మే 20న ప్రారంభోత్సవం జరిగిన కొన్ని రోజుల తర్వాత ప్రారంభించబడిన యుద్ధ క్రీడలు - తన ప్రారంభ ప్రసంగానికి "శిక్ష" అని చైనా పేర్కొంది, దీనిని బీజింగ్ "తైవాన్ స్వాతంత్ర్యం యొక్క ఒప్పుకోలు" అని పేర్కొంది.యుద్ధనౌకలు, ఫైటర్ జెట్‌లు మరియు కోస్ట్‌గార్డ్ నౌకలతో తైవాన్‌ను చుట్టుముట్టిన చైనా, మూడు రోజుల కసరత్తులు - జాయింట్ స్వోర్డ్-2024%ూ% అని పిలుస్తారు - ద్వీపంపై నియంత్రణను స్వాధీనం చేసుకునే దాని సామర్థ్యాన్ని పరీక్షిస్తున్నట్లు చైనా పేర్కొంది.వ్యాయామాల తరువాత, బీజింగ్ ""తైవాన్ స్వాతంత్ర్యం' రెచ్చగొట్టడం కొనసాగినంత కాలం సైనిక ఒత్తిడి కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసింది.


### ఆయుధాల విక్రయం

తైవాన్ - చైనా నుండి ఇరుకైన 180-కిలోమీటర్ల (110-మైలు) జలసంధి ద్వారా వేరు చేయబడింది - దాని స్వంత ప్రభుత్వం, సైనిక మరియు కరెన్సీ ఉంది.చైనా ద్వీపం చుట్టూ ఒత్తిడిని పెంచడంతో, తైవాన్ కీలక భాగస్వామి అయిన యునైటెడ్ స్టేట్స్ నుండి సైనిక కొనుగోళ్లను పెంచుతూ స్నేహపూర్వక దేశాలతో ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడానికి ప్రయత్నించింది.యునైటెడ్ స్టేట్స్ 1979లో తైపీ నుండి బీజింగ్‌కు దౌత్యపరమైన గుర్తింపును మార్చింది, అయితే ఇది తైవాన్ యొక్క అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా మిగిలిపోయింది, చైనా నుండి పదే పదే ఖండనలకు దారితీసింది.మంగళవారం, వాషింగ్టన్‌లోని %ఖూ% పెంటగాన్ తైవాన్‌కు రెండు ఆయుధాల విక్రయాలకు ఆమోదం ప్రకటించింది: మానవరహిత వైమానిక వాహనాల్లో 300 మిలియన్లు మరియు 700 కంటే ఎక్కువ స్విచ్‌బ్లేడ్‌లతో సహా పరికరాల కోసం %వి%60.2 మిలియన్లు - ఒక సూక్ష్మ, ఖచ్చితమైన-గైడెడ్ క్షిపణి.తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం వాషింగ్టన్‌కు కృతజ్ఞతలు తెలిపింది, ఈ ఒప్పందాలు ఒక నెలలో అమలులోకి రానున్నాయి."చైనీస్ కమ్యూనిస్ట్ పార్టీ తైవాన్ చుట్టూ తరచూ సైనిక కార్యకలాపాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ సందర్భంలో యుఎస్ వైపు శత్రువుల బెదిరింపులకు త్వరగా స్పందించగల ఆయుధాల వస్తువులను విక్రయించడానికి అంగీకరించింది" అని మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ నెల ప్రారంభంలో, వాషింగ్టన్ కూడా సుమారు %వి%300 మిలియన్ల విలువైన %ఖీ%-16 ఫైటర్ జెట్‌ల కోసం పరికరాలు మరియు విడిభాగాల విక్రయానికి ఆమోదం తెలిపింది.తైవాన్ రక్షణ వ్యూహంలో "స్థిమితం" అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని పునరుద్ఘాటిస్తూ, అమెరికా మద్దతు ఇచ్చినందుకు శ్రీ లై బుధవారం కృతజ్ఞతలు తెలిపారు."తైవాన్ ప్రజలు శాంతిని ప్రేమిస్తారు మరియు ఇతరుల పట్ల దయతో ఉంటారు, అయితే శాంతికి బలంతో మద్దతు ఇవ్వాలి. సంసిద్ధత ద్వారా శాంతిని సాధించడం సంఘర్షణను నివారించడానికి మార్గం" అని అతను చెప్పాడు.కొత్త అధ్యక్షుడిని చైనా "ప్రమాదకరమైన వేర్పాటువాది"గా పరిగణిస్తుంది మరియు తైవాన్ "ఇప్పటికే స్వతంత్రంగా" ఉన్నందున అధికారికంగా స్వాతంత్ర్యం ప్రకటించాల్సిన అవసరం లేదని, అతని పూర్వీకుడు త్సాయ్ ఇంగ్-వెన్ వాక్చాతుర్యంతో సన్నిహితంగా మెలిగింది.మిస్టర్ లై మరియు మిస్టర్ త్సాయ్ యొక్క డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ పార్టీ తైవాన్ సార్వభౌమాధికారాన్ని చాలా కాలంగా నొక్కిచెప్పింది మరియు చైనా 2016 నుండి తైపీతో ఉన్నత స్థాయి కమ్యూనికేషన్‌లను నిర్వహించలేదు.తన ప్రారంభ ప్రసంగం సందర్భంగా, మిస్టర్ లై బీజింగ్‌తో సంభాషణను పునఃప్రారంభించాలనే బహిరంగతను సూచించాడు, రెండు వైపులా మార్పిడిని అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు.


### అయితే చైనా ఆ ప్రకటనలను తిప్పికొట్టింది.

ఇది ద్వీపం చుట్టూ దాదాపు రోజువారీ నౌకాదళ నౌకలు మరియు యుద్ధ విమానాల ఉనికిని కొనసాగిస్తూనే ఉంది, ఇది గ్రే జోన్ వ్యూహాలు అని పిలవబడేది, ఇది పూర్తిగా యుద్ధ చర్యకు దూరంగా ఉంటుంది, కానీ తైవాన్ సైన్యాన్ని నిర్వీర్యం చేయడానికి ఉపయోగపడుతుంది.ఇటీవలి నెలల్లో, చైనీస్ కోస్ట్ గార్డ్ నౌకలు తైవాన్ వెలుపలి ద్వీపాల చుట్టూ కూడా గుర్తించబడ్డాయి, కొన్ని సమయాల్లో క్లుప్తంగా దాని నిరోధిత జలాల్లోకి ప్రవేశిస్తున్నాయి.తైవాన్ డిప్యూటీ కోస్ట్ గార్డ్ హెడ్ హ్సీ చింగ్-చిన్ బుధవారం మాట్లాడుతూ, జూన్ మొదటి 14 రోజులలో, తైపీ-నిర్వహణలో ఉన్న కిన్‌మెన్ ద్వీపం చుట్టూ ఉన్న నీటిలో సగటున నాలుగు చైనీస్ కోస్ట్ గార్డ్ నౌకలను ఏజెన్సీ గుర్తించిందని చెప్పారు.

# ఖగోళంలో ఏం జరుగుతోంది
# వందేండ్ల క్రితం కనిపించిన ప్లానెట్ 9 ఏమైపోయింది



ఈ నేల నాది, ఈ ఇల్లు నాది అనుకునే భావనల నుంచి కాస్త బయటకు వచ్చి చీకటివేళ ఆకాసాన్ని చూస్తే, పలకరిస్తున్నట్టుగా మిణుకుమిణుకుమనే తారలు. వాటి మధ్య సొట్టబుగ్గలతో జాబిలి, ఆ జాబిలికి కాస్త దూరంగా స్థిరంగా కాంతిని ప్రతిఫలించే గ్రహాలు. ఇప్పుడంటే నేల మీద పరుగులు పెరిగి, నింగి వంక చూసే తీరిక, ఓపిక ఉండటం లేదు కానీ ఒకప్పుడు ఆకాశం వంక చూడటం, గ్రహగతులను గమనించడం చాలామందికి తెలిసిన విద్యగానే ఉండేది. అలా చూస్తూనే గ్రహాలను, నక్షత్రాలను వేర్వేరుగా గుర్తించారు. మన సౌరకుటుంబంలో ఉన్న బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురుడు, శని గ్రహాలను కేవలం కంటి చూపుతోనే కనిపెట్టారు అంటే ఆశ్చర్యంగా ఉండ వచ్చు. యురేనస్, నెప్ట్యూన్, ప్లూటోలను మాత్రమే టెలిస్కోప్ సాయంతో కనుగొన్నారు. వాటిలో ప్లూటో.. గ్రహం హోదాను కోల్పోయాక నవగ్రహాలు కాస్తా అష్టగ్రహ కూటమిగా మిగిలిపోయాయి. కథ ఇక్కడితో ఆగలేదు. నెప్ట్యూన్ ఆవల ఓ భారీ గ్రహం ఉందనే వార్తలు ఆసక్తి కలిగిస్తున్నాయి. ఆ గ్రహపు స్థితిగతుల మీద కచ్చితమైన సమాచారం లేకపోయినా దాని ఉనికి మీద మాత్రం సందేహాలు వీడిపోతున్నాయి. అంతరిక్షంలో ఏం జరుగుతున్నదో, ఆకాశంలో ఎక్కడ ఏముందో తెలుసుకునేందుకు ఇప్పుడు సవాలక్ష మార్గాలున్నాయి. కానీ ఒకప్పుడు కేవలం కంటిచూపు, మస్తిష్కంలో సాగే విశ్లేషణలు, తాళపత్రాల మీద లెక్కలే ఆధారంగా ఉండేవి. టెలిస్కోప్ వచ్చాక, ఆవిష్కరణల వేగం పుంజుకుంది. హాన్స్ లిపర్‌షే అనే డచ్ అద్దాల వ్యాపారి, 1608లో టెలిస్కోప్‌ను కనుగొన్నాడు. దాన్ని గెలీలియో ఖగోళ పరిశోధనకు అనువుగా మార్చాడు. అయినా ఓ కొత్త గ్రహాన్ని కనుగొనడానికి దాదాపు రెండు శతాబ్దాలు పట్టింది. విలియమ్ హర్షల్ అనే శాస్త్రవేత్త 1781లో యురేనస్ గ్రహాన్ని కనిపెట్టాడు. దాంతోపాటే కొన్నివేల ఖగోళ పదార్థాలనీ కనిపెట్టాడు హర్షల్. అప్పటిదాకా ఆరు గ్రహాల జాబితానే వల్లె వేస్తున్న పిల్లలు యురేనస్ పేరును బట్టీపట్టసాగారు. సౌర కుటుంబంలోకి కొత్తగా చేరిన ఈ యురేనస్‌ను గమనించేందుకు ఖగోళ శాస్త్రవేత్తలంతా తమ టెలిస్కోప్‌లను ఆ దిశగా ఎక్కుపెట్టారు. అయితే దాని భ్రమణాన్ని పరిశీలించినవారికి ఏదో తేడా కనిపించింది. దాని ఆవల ఉన్న మరో వస్తువేదో యురేనస్ గతిని ప్రభావితం చేస్తున్నట్టు అనిపించింది. ఆ లెక్కల ఆధారంగా యురేనస్ అవతల గమనించినప్పుడు నెప్ట్యూన్ బయటపడింది. గ్రహాల జాబితా పెరిగింది. నెప్ట్యూన్ తర్వాత కూడా మరో గ్రహం ఉంది అనే అనుమానానికి కూడా ఈ సిద్ధాంతమే కారణం. నెప్ట్యూన్ గతిని మరో గ్రహమేదో ప్రభావితం చేస్తున్నది అనుకున్నప్పుడు అది ప్లూటో ఏమో అనుకున్నారు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని తర్వాత అర్థమైపోవడంతో మరో గ్రహం కోసం అన్వేషిస్తున్నారు. వందేండ్ల క్రితమే లోవెల్ అనే శాస్త్రవేత్త నెప్ట్యూన్ ఆవలి గ్రహానికి, ప్లానెట్ అని పేరు పెట్టాడు. అమెరికాకు చెందిన ఈ లోవెల్ చిత్రమైన మనిషి. రచయిత, వ్యాపారవేత్త, గణిత శాస్త్రవేత్త అయిన లోవెల్ కుజగ్రహం మీద కనిపించే చారలను ఆనకట్టలుగా భావించాడు. ఆధునిక నాగరికతకు చెందినవారు అక్కడ ఉంటూ, ఆ ఆనకట్టలను నిర్మించారని నమ్మాడు. తన నమ్మకాన్ని ప్రచారం చేస్తూ ఏకంగా మూడు పుస్తకాలు రాశాడు. నెప్ట్యూన్ ఆవల ఓ మార్మిక గ్రహం ఉందనీ, దాని పేరు ప్లానెట్ ఎక్స్ అనీ చెప్పుకొచ్చాడు. లోవెల్ మాటల్ని ఎవరూ ఖాతరు చేయలేదు కానీ, ప్లానెట్ ఎక్స్ అన్న పేరు మాత్రం స్థిరపడిపోయింది. తర్వాత కాలంలో దీని గురించి విస్తృతమైన పరిశోధనలు చేసిన బ్రౌన్, బెటిజిన్ అనే శాస్త్రవేత్తలు ఈ గ్రహానికి పెర్స్యూబర్, జార్జ్ లాంటి రకరకాల పేర్లు సూచించారు. నెప్ట్యూన్ ఆవల ఉన్న ఖగోళ వస్తువులన్నిటినీ కూడా ట్రాన్స్ నెప్ట్యూనియన్ ఆబ్జెక్ట్స్ పేరుతో పిలుస్తున్నారు. వాటిలో ఈ గ్రహమూ ఒకటి. ఖగోళంలో ఓ వస్తువు ఉనికిని స్పష్టంగా నిరూపించేంతవరకు దానికి పేరు పెట్టేందుకు అంతర్జాతీయ ఖగోళ సమాఖ్య ఒప్పుకోదు. కాబట్టి ఈ గ్రహానికి ఇంతవరకు ఏ పేరూ స్థిరపడలేదు. ప్రస్తుతానికి ప్లానెట్ 9 పేరుతో శాస్త్రవేత్తలు దీని గురించిన సమాచారాన్ని పంచుకుంటున్నారు. ప్లానెట్ 9 ఎలా ఆవిర్భవించిందిప్లానెట్ 9 ఎలా ఏర్పడింది అనే విషయం మీద అనేక సిద్ధాంతాలు ప్రచారంలో ఉన్నాయి. 1 ఓ అంచనా ప్రకారం మొదట్లో ఈ గ్రహం గురుడు, శని లాంటి భారీ గ్రహాలకు దగ్గర్లో ఉండేది. వాటి గురుత్వాకర్షణ శక్తి వల్ల ఏ ఇతర గ్రహం కూడా, ఆ మార్గంలోకి రాకుండా ఉంటాయి. అలా ప్లానెట్ 9, క్రమంగా పెద్ద గ్రహాల నుంచి తప్పుకొని, దూరంగా వెళ్లిపోయిందని అంటారు. 2 మరో సిద్ధాంతం ప్రకారం ప్లానెట్ 9, ఇతర నక్షత్రానికి చెందిన గ్రహం. కానీ సూర్యుడి ఆకర్షణ వల్ల, మన సౌర కుటుంబంలోకి వచ్చి చేరింది. 3 వాయువులు, ధూళికణాల కలయికతో అక్కడికక్కడే ఈ గ్రహం ఏర్పడిందని మరో ఊహ. 4 సౌర కుటుంబం ఏర్పడే సమయంలో ఇతర గ్రహాల్లాగానే ఈ ప్లానెట్ 9 ఏర్పడిందనీ, అయితే ఓ గ్రహంగా రూపాంతరం చెందకుండానే అసంపూర్ణంగా మిగిలిపోయిందనీ ఇంకో మాట. వలయంలో కలవరంసౌర కుటుంబంలో గ్రహాలన్నీ ఏర్పడిపోయాక మిగిలిన శకలాలన్నీ ఒక వలయంలా ఏర్పడి తిరుగుతున్నాయి. వాటిని కనుగొన్న శాస్త్రవేత్త పేరుమీదుగా, దానికి కైపర్ బెల్ట్ అని పేరు పెట్టారు. వీటిలో కొన్ని రాతితో, కొన్ని లోహాలతో, మరికొన్ని గడ్డకట్టిన వాయువులతో ఉంటాయి. యురేనస్ గ్రహాన్నీ, అలాగే కైపర్ బెల్టులో ఉన్న సెడ్నా లాంటి పదార్థాలను ఒక భారీ గ్రహమేదో ప్రభావితం చేస్తున్నదని గ్రహించారు. ఓ 11 ఖగోళ పదార్థాలు ఒకే దిశలో, ఒకే వేగంతో కదులుతుండటం ఈ సిద్ధాంతానికి బలాన్నిచ్చింది. కాలిఫోర్నియాకు చెందిన మైక్ బ్రౌన్, కాన్‌స్టాంటిన్ బెటిజిన్ ఈ గ్రహపు పరిణామాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం చేశారు. మన భూమి కంటే ఈ గ్రహం 5-6 రెట్లు బరువుగా ఉంటుందని, 2-4 రెట్లు అధిక పరిమాణంతో ఉండవచ్చనీ తేల్చారు. అది మొదలు ఎంతోమంది శాస్త్రవేత్తలు ఈ గ్రహం గురించి మరిన్ని వివరాలను ఊహిస్తున్నారు. వీటి విషయంలో వేర్వేరు శాస్త్రవేత్తల లెక్కలు వేర్వేరుగా ఉన్నాయి కానీ ఊహ కోసం ఓసారి వాటిలో ముఖ్యమైనవాటిని చూద్దాం. ఈ గ్రహం, సూర్యుడి చుట్టూ తిరిగేందుకు పది నుంచి 20 వేల సంవత్సరాలు పడుతుందని ఓ అంచనా. భూమి నుంచి సూర్యుడికి మధ్య ఉన్న దూరాన్ని ఆస్ట్రనామికల్ యూనిట్‌గా పేర్కొంటారు. ఖగోళ దూరాలను ఈ లెక్కతో పోలుస్తారు. మన భూమి నుంచి ఈ తొమ్మిదో గ్రహం 400-800 ల దూరంలో ఉందని అంటున్నారు. భూమి లాగానే ఈ తొమ్మిదో గ్రహం కూడా సూర్యుడి చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతున్నది. రాతి చుట్టూ గడ్డకట్టుకున్న మంచుతో ఈ గ్రహం




కప్పబడి ఉందని ఊహిస్తున్నారు. అతుకుల వెతుకులాటసాంకేతికత ఇంతలా అభివృద్ధి చెందిన సమయంలో ఓ పెద్ద గ్రహం మన కళ్లు కప్పి తిరగడం ఆశ్చర్యంగా ఉండవచ్చు. కానీ ఈ అనంత విశ్వంలో మన ఉనికి పిపీలికమే అని చెప్పేందుకు, ఈ గ్రహాన్ని కనిపెట్టలేకపోవడమే ఓ పెద్ద ఉదాహరణ. నెప్ట్యూన్‌కు సూర్యుడికి మధ్య ఎంత దూరం ఉందో నెప్ట్యూన్ నుంచి అంతకు 13-26 రెట్ల దూరంలో ఈ తొమ్మిదో గ్రహం ఉంది. అల్లంత దూరంలో ఉన్న గ్రహం నుంచి ప్రతిఫలించే కాంతి చాలా చాలా తక్కువగా ఉంటుంది. ప్లూటో కంటే 600 రెట్లు కాంతిహీనంగా ఈ గ్రహం ఉంటుందని అనుమానం. పైగా ఇది సూర్యుని చుట్టూ దీర్ఘవృత్తాకారంలో తిరుగుతుంది కాబట్టి, బాగా దూరంగా వెళ్లినప్పుడు దాన్ని కనిపెట్టడం కష్టం! అయినా పట్టు విడవకుండా వేర్వేరు మార్గాలలో ప్లానెట్ 9 ఉనికిని కనిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. సూపర్ కంప్యూటర్, ప్రత్యేక సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇప్పటిదాకా అందుబాటులో ఉన్న ఖగోళ చిత్రాలన్నిటినీ పరిశీలిస్తూ ప్లానెట్ 9 కక్ష్య అని ఊహించే ప్రాంతంలో ఏదైనా వస్తువు కనిపిస్తుందేమో చూస్తున్నారు. హవాయి ద్వీపంలో మౌనాకి అనే నిద్రాణ అగ్నిపర్వతం మీద సుబారు టెలిస్కోప్ ఉంది. ప్రపంచంలో అతి పెద్ద దూరదర్శినులలో ఇదీ ఒకటి. ఇక్కడినుంచి తరచూ ప్లానెట్ 9 ఉనికిని గుర్తించే ప్రయత్నం జరుగుతున్నది. చిలీలో వేరా రూబిన్ నక్షత్రశా భూమి నుంచి కనిపించే ఆకాశం మొత్తాన్నీ దశలవారీగా చిత్రీకరించింది. ఆ డేటాను ఉపయోగించుకుని ప్లానెట్ 9 ఆనవాళ్లను గమనిస్తున్నారు. ఈ గ్రహం ప్రయాణిస్తున్నది అని ఊహిస్తున్న కక్ష్యలోని గ్రహశకలాలు, తోకచుక్కల్ని నిశితంగా గమనిస్తే%ౌ% వాటి మీద కచ్చితంగా ప్లానెట్ 9 ప్రభావం కనిపిస్తుంది. శాస్త్రవేత్తలు అదే చేస్తున్నారు. తక్కువ కాంతి ఉన్న ఖగోళ వస్తువులను కనుగొనేందుకు రేడియేషన్‌తో పనిచేసే టెలిస్కోపులను ఉపయోగిస్తారు. వెలుతురు లేకున్నా చల్లదనమో, వేడో ఉంటుంది కదా! ఇన్‌ఫ్రారెడ్ కిరణాల ద్వారా ఈ ఉష్ణోగ్రతలను పసిగట్టి, అక్కడ ఓ గ్రహమో, గ్రహశకలమో ఉన్నట్టు నిర్ధారించవచ్చు. ఈ సాంకేతికతతో పనిచేసే అధునాతన టెలిస్కోపులతో ప్లానెట్ నైన్ ఉనికిని గమనించే ప్రయత్నం జరుగుతున్నదిగ్రహరాజు సూర్యుడువేద వాఙ్మయంలో గ్రహగతుల గురించి విస్తారమైన విశ్లేషణలు కనిపిస్తాయి. ఖగోళ శాస్త్రం నక్షత్రంగా తేల్చిన సూర్యుణ్ని జ్యోతిశ్శాస్త్రం గ్రహంగా పేర్కొన్నది. సూర్యుడు, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని ఏడు గ్రహాలతోపాటు రాహువు, కేతువును ఛాయా గ్రహాలుగా చెబుతున్నది. ఈ గ్రహాలన్నిటికీ రవిని రాజుగా నిర్ణయించింది. ఆయా గ్రహాలకు భావాలను నిర్దేశించింది. ద్వాదశ రాశుల్లో గ్రహ గమనాన్ని బట్టి.. ఫలితాలు నిర్దేశించింది. రవి కాంతి ఛత్రంలోకి వెళ్లిన గ్రహాలు తమ శక్తిని కోల్పోతాయని.. గ్రహరాజు ప్రభావం అలాంటిదని పలు జ్యోతిష గ్రంథాలు పేర్కొన్నాయి. ముందే కనుగొన్న భారతీయుడు? నెప్ట్యూన్ ఆవలి గ్రహం గురించి ఇంతలా చర్చ జరుగుతున్న సమయంలో వందేండ్ల క్రితం ఓ భారతీయ ఖగోళ శాస్త్రవేత్త ప్రతిపాదించిన సిద్ధాంతం తెర మీదకు వచ్చింది. 1911లోనే వెంకటేశ్ కేటకర్ అనే శాస్త్రవేత్త, నెప్ట్యూన్‌కి ఆవల మరో రెండు గ్రహాలు ఉన్నాయని చెప్పడమే కాకుండా వాటికి బ్రహ్మ, విష్ణు అని పేర్లు కూడా పెట్టాడు. ఫ్రెంచ్ ఖగోళ పత్రికలో ఈ సిద్ధాంతాన్ని ప్రచురించారు కూడా! ఈ వ్యాసం వెలుగులోకి వచ్చిన రెండు దశాబ్దాల తర్వాత ప్లూటో గ్రహాన్ని కనుగొన్నారు. ఆశ్చర్యం ఏమిటంటే సూర్యుడి నుంచి ప్లూటో వరకు ఉన్న దూరం, సూర్యుడి చుట్టూ అది తిరిగే సమయం వెంకటేశ్ సూచించిన లెక్కలకు చాలా దగ్గరగా ఉండటం. మరి రెండో గ్రహం గురించి వెంకటేశ్ అంచనా నిజమో కాదో తెలియాలంటే, దాని ఉనికి గురించి పూర్తి సమాచారం రావాల్సిందే. దురదృష్టం ఏమిటంటే ఈ శాస్త్రవేత్త గురించి ఇటు ప్రజలకు కానీ, అటు వైజ్ఞానిక లోకానికి కానీ తెలియకపోవడం. పాపం ప్లూటోనెప్ట్యూన్ గతిలో మార్పులకు కారణం ప్లూటోనే అని నిర్ధారించుకుంటే, మరో గ్రహం గురించిన ఆలోచన వచ్చేదే కాదు. కానీ ప్లూటోకి అంత శక్తి లేదని గ్రహించారు శాస్త్రవేత్తలు. ఓ గ్రహానికి ఉండాల్సిన- గుండ్రంగా ఉండటం, సూర్యుని చుట్టూ తిరగడం అనే లక్షణాలు ప్లూటోకి ఉన్నప్పటికీ%ౌ% దాని దారిలో ఎలాంటి అడ్డంకులూ లేకుండా చేసుకునేంత శక్తి లేదు. ఓ గ్రహానికి ఉండాల్సిన ముఖ్యమైన లక్షణం ఇదే. ఒకవేళ ప్లూటోను కనుక గ్రహంగా గుర్తిస్తే%ౌ% కైపర్ బెల్టులోని సెడ్నా, ఎరిల్ లాంటి ఇతర మరుగుజ్జు గ్రహాలను కూడా గుర్తించాల్సి ఉంటుంది! రోచ్ లిమిట్‌రెండు ఖగోళ వస్తువుల మధ్య కనీస దూరానికి సంబంధించిన పరిమితిని రోచ్ లిమిట్ సూచిస్తుంది. ఒక చిన్న ఖగోళ వస్తువు మరో పెద్ద వస్తువు గురుత్వాకర్షణకు లోను కావద్దొంటే%ౌ% పెద్ద వస్తువు వ్యాసార్ధంతో పోలిస్తే చిన్న వస్తువు కనీసం రెండున్నర రెట్లు ఎక్కువ దూరంలో ఉండాలి. లేకుంటే చిన్న వస్తువు పెద్దదాని ఆకర్షణకు లోనవుతుంది. ఉదాహరణకు శని గ్రహం చుట్టూ ఉండే వలయాలు. శని గ్రహానికి చెందిన ఓ ఉపగ్రహం మధ్య దూరం శని గ్రహం వ్యాసంతో పోలిస్తే రెండున్నర రెట్ల కంటే తక్కువగా ఉండటంతో అది కాస్తా విచ్ఛిన్నమైపోయింది. ఆ భాగాలే శని గ్రహం చుట్టూ వలయాలుగా తిరుగుతున్నాయేమో అని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. ఈ సిద్ధాంతాన్ని పందొమ్మిదో శతాబ్దానికి చెందిన ఫ్రెంచి ఖగోళ శాస్త్రజ్ఞుడు ఎడ్వర్డ్ రోచ్ ప్రతిపాదించాడు. అయితే ఇది భూమి చుట్టూ తిరిగే చాలా చిన్న పరిమాణంలో ఉండే కృత్రిమ ఉపగ్రహాలకు వర్తించదు. ఉన్నట్టా లేనట్టా! ఖగోళాన్ని దుర్భిణి వేసి గాలిస్తున్నా ప్లానెట్ 9 కనిపించడం లేదు. నెప్ట్యూన్ దాటి వెళ్లిన వాయేజర్ 2, న్యూ హొరైజాన్స్ అనే వ్యోమనౌకలక అక్కడ ఓ భారీ గ్రహం ఉన్న ఆనవాళ్లు కనిపించలేదు. అలాగని దాని ఉనికిని కొట్టిపారేద్దామంటేకైపర్ బెల్టులో ఉన్న వస్తువుల వింత ప్రవర్తనకు కారణం ఏమిటి? ఈ ప్రశ్నకు ప్లానెట్ 9 కాకుండా ఇతర కారణాలను అన్వేషించే పనిలో పడ్డారు శాస్త్రవేత్తలు. కైపర్ బెల్టులో లెక్కలేనన్ని మరుగుజ్జు గ్రహాలు, శకలాలు ఉన్నాయి. వాటిలో కొన్నిటి కక్ష్య ఒకేలా సాగడం యాదృచ్ఛికం కావచ్చు. వలయాకారంలో ఎన్నో వస్తువులుప్రయాణిస్తున్నప్పుడు, వాటిలోని కొన్ని భాగాలు ఆ వలయంతోపాటు సాగుతాయి. అదేమీ అసాధారణం కాదు. కైపర్ బెల్టులో నెలకొన్న పరిస్థితులకు కారణం ప్లానెట్ 9 మాత్రమే కాకపోవచ్చు అంటారు కొందరు శాస్త్రవేత్తలు. ఇది ఫలానా చోట ఉంది, ఇంత వైశాల్యంతో ఉంది అని వేసే ంచనాలు నిజం కాకపోవచ్చు అన్నది వారి వాదన. దానికి కారణం మరో గ్రహం కావచ్చు. అది మరింత దగ్గరగానో, చాలా దూరంలోనో ఉండవచ్చు. కోజొయ్ మెకానిజం అనే సిద్ధాంతం చెప్పేదేంటంటే%ౌ% కొన్ని ఖగోళ వస్తువులు పరస్పర ఆకర్షణతో కలిసి తిరిగే అవకాశం ఉంది. దీనికి ప్లానెట్ 9 ప్రభావమే కారణం కానవసరం లేదు. ఈ కైపర్ బెల్టులోని వస్తువులను ఆకర్షిస్తున్న ప్లానెట్ 9 అసలు ఓ గ్రహమే కాకపోతే ఇంకేమిటి? అనే ప్రశ్న కూడా వస్తోంది. కృష్ణబిలాలు కూడా తమ చుట్టూ ఉన్న వాతావరణం మీద ఇలాంటి ప్రభావమే చూపిస్తాయి. కృష్ణబిలాలు కాంతిని సైతం మింగేస్తాయి కాబట్టి, వాటిని కనిపెట్టడం అంత తేలిక కాదు. ఎంత ప్రయత్నిస్తున్నా ప్లానెట్ 9 కనిపించకపోవడానికి కారణం ఇదేనేమో అని ఓ అనుమానం! ప్లానెట్ 10 కూడా ఉంటుందాప్లానెట్ 9 కైపర్ బెల్టులో భాగంగానో, దానికి సమీపంగానో ఉండవచ్చు. కానీ అక్కడితో సౌర కుటుంబం అంతమవదు. ఈ వలయానికి ఆవల




మరో గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ఊహిస్తున్నారు. కైపర్ బెల్ట్ ఒక్కసారిగా అంతమైపోయి, తర్వాత అంతా నిర్మానుష్యంగా ఉండటానికి కారణంఆ గ్రహమే అంటున్నారు. సౌర కుటుంబం చుట్టూ కైపర్ బెల్ట్ ఉంటే, మరింత దూరంలో ఊర్ట్ క్లౌడ్ అనే మరో వలయం ఉంటుంది. గడ్డకట్టిన వాయువులు, గ్రహశకలాలతో నిండి ఉండే ప్రదేశమిది. కొన్ని తోకచుక్కలు ఆవిర్భవించేది ఇక్కడే. ఇందులో టైకీ అనే ఓ భారీ గ్రహం ఉందని కొందరు శాస్త్రవేత్తలు ప్రతిపాదించారు. పేరుతో నాసా ఖగోళ శాస్త్రం పట్ల ఆసక్తి ఉన్నవారితో రకరకాల ప్రాజెక్టులు చేపడుతున్నది. నెప్ట్యూన్ ఆవల గ్రహాల ఉనికిని కనుక్కోవడమే దీని ఉద్దేశం. ఇందులో భాగంగా రకరకాల గ్రహాలఉనికి బయటపడుతున్నది కానీ వాటిలో చెప్పుకోదగ్గవి ఏవీ తోచడం లేదు. మొత్తానికి ప్లానెట్ 9 ఉందనే అనుమానం చాలా బలంగానే ఉంది. అందుకు అనుకూలంగా, ప్రతికూలంగా ఎన్నో సాక్ష్యాలూ ఉన్నాయి. మనిషి అల్పసంతోషి. ఓ కొత్త గ్రహం ఉందని తెలిసినప్పుడు%ౌ% దానివల్ల ఎలాంటి ఉపయోగం లేకున్నా ఓ తెలియని సంతోషానికి గురవుతాడు. అందుకే అందరూ ప్లానెట్ 9 ఉనికి పట్ల ఆశగా ఉన్నారు. ఒకవేళ మనం చెప్పుకొన్న చోట, ఊహించిన పరిమాణంలో ప్లానెట్ 9 లేకున్నా%ౌ% సౌర కుటుంబపు అంచుల లోపల ఏదో ఒక కొత్త గ్రహం దొరికేందుకు మాత్రం చాలా అవకాశాలే ఉన్నాయి. విశ్వానికి ఉన్న ప్రత్యేకతే అది. అందులో రాశికి కొదవ లేదు. రహస్యాలకు అంతం ఉండదు. అంతేకాదు%ౌ% బ్రహ్మాండాన్ని గమనించినప్పుడు, పరిశోధిస్తున్నప్పుడు మనం ఎంత సామాన్యులమో కూడా తెలిసొస్తుంది!

## స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నారా.. వీటిపై దృష్టిసారించండి



స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌పై నిపుణుల సలహాదేశీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టాలనుకునే మదుపరులు.. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారించాలని మెజారిటీ నిపుణులు సూచిస్తున్నారు. ఇటీవలే మునుపెన్నడూ లేనివిధంగా బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 76,000 మార్కును, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 23,100 స్థాయిని తాకిన విషయం తెలిసిందే. దీంతో ఈ ర్యాలీ వెనుక ఆకర్షణీయమైన కార్పొరేట్ త్రైమాసిక ఫలితాలు, బలమైన ఆర్థికాంశాలున్నాయని ఎక్స్‌పర్ట్స్ విశ్లేషిస్తున్నారు. ఈ క్రమంలోనే రిటైల్ ఇన్వెస్టర్లు.. క్వాలిటీ స్టాక్స్‌ను కొనేందుకున్న అవకాశాలను పరిశీలించాల్సిందిగా సలహా ఇస్తున్నారు. కార్పొరేట్ బ్యాలెన్స్ షీట్లు ఐదేండ్ల క్రితంతో పోల్చితే క్లీన్‌గా ఉన్నాయని, విస్తరణకు వీలు కూడా ఉందంటున్న విశ్లేషకులు.. ఈ కంపెనీల షేర్లలో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని కూడా చెప్తున్నారు. కాగా, ఎన్నికలు, ఫలితాల దృష్ట్యా కొద్ది రోజుల వరకు మార్కెట్లలో ఒడిదొడుకులు తప్పవని కూడా పేర్కొంటున్నారు. ఈ రంగాల్లో..ఆటోమోటివ్, రియల్టీ, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, కన్స్యూమర్ డిస్క్రీషియనరీ షేర్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్స్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, కెమికల్ రంగాల షేర్లలోనూ పెట్టుబడులకు వీలున్నది. కాబట్టి ఇన్వెస్టర్లు తమ ఆర్థిక లక్ష్యాలకు, అందుబాటులో ఉన్న నగదు నిల్వలకు, రిస్క్‌ను భరించే స్థాయికి అనుగుణంగా పెట్టుబడులకు వెళ్లవచ్చు. నిజానికి ఈ ఏడాదిలో ఇప్పటిదాకా బీఎస్ఈ సెన్సెక్స్ 4 శాతం వరకు పుంజుకున్నది. భారతీయ ఈక్విటీల్లో నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ) తమ పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నా సూచీలు రికార్డు గరిష్ఠాలకు చేరడం కలిసొచ్చే అంశమేనని చెప్పవచ్చు. ఈ ఏడాదిలో ఇప్పటిదాకా ఎఫ్‌పీఐలు దాదాపు రూ. 21,000 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు మరి. కంపెనీలు తమ త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటిస్తున్నాయి. చాలా సంస్థలు ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. రిటైల్ ఇన్వెస్టర్లు దీర్ఘకాలిక పెట్టుబడులకే వెళ్లాలి. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ల (సిప్)ను పరిశీలించవచ్చు. అవకాశాలను సద్వినియోగం చేసుకుని లాభాలను ఆర్జించవచ్చు. -తేజస్ ఖోడే, ఫీర్స్ వ్యవస్థాపక సీఈవోస్టాక్ మార్కెట్లు పెరగడం వెనుక బలమైన కారణాలే ఉన్నాయి. కనుక ఇది నిలకడైన ర్యాలీగానే చెప్పుకోవచ్చు. మున్ముందు సూచీలు మరింతగా పెరిగే వీలుందనే అనుకుంటున్నా. కాబట్టి దీర్ఘకాలిక పెట్టుబడులకు అనువుగానే భావించవచ్చు. ఇక ఈక్విటీల్లో రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం తక్కువగా ఉన్నది. ఇంకా పెరగాలి-ఉపాసన భరద్వాజ్, కొటక్ మహీంద్రా బ్యాంక్ ప్రధాన ఆర్థికవేత్తపోర్ట్‌ఫోలియోల్లో వైవిధ్యం, బలమైన మూలాలున్న క్వాలిటీ స్టాక్స్‌లో పెట్టుబడులు, ఊహాజనిత ట్రేడింగ్‌కు దూరంగా ఉండటం వల్ల స్టాక్ మార్కెట్ రిస్క్‌లను మదుపరులు అధిగమించవచ్చు. ముఖ్యంగా స్వల్పకాలిక పెట్టుబడులకు వెళ్లకుండా కనీసం 2-3 ఏట్కండ్లైనా దీర్ఘకాలిక పెట్టుబడులకు వెళ్లాలి. -వినాయక్ మెహెతా, ఇన్ఫినిటీ గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్

## ఏప్రిల్‌లో 71 లక్షల భారత యూజర్ల ఖాతాలపై వాట్సాప్ వేటు





ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ మెషీన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్ ఉపయోగించి అనుమానాస్పద ఖాతాలను గుర్తించి నిషేధిస్తోంది. స్కామర్స్, ప్రైవసీ పాలసీలను ఉల్లంఘించిన లక్షలాది ఇండియన్ యూజర్స్‌ను వాట్సాప్ నిషేధించింది. వాట్సాప్ తన తాజా భారత్ మంత్లీ రిపోర్ట్‌లో ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ పలు వివరాలు వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్30 మధ్య నిబంధనలను ఉల్లంఘించిన దాదాపు 71 లక్షల భారత యూజర్లను నిషేధించినట్లు పేర్కొంది. తమ ప్లాట్‌ఫాం దుర్వినియోగం నివారించి మెరుగ్గా రూపొందించేందుకు వీలుగా ఈ చర్యలు చేపట్టినట్టు వెల్లడించింది. యూజర్లు తమ నిబంధనలను ఉల్లంఘించడం కొనసాగిస్తే మరిన్ని బ్యాన్స్ అమలుచేయక తప్పదని స్పష్టం చేసింది. ఏప్రిల్‌లో ఏకంగా 71,82,000 అకౌంట్స్‌ను వాట్సాప్ బ్యాన్ చేసింది. వీటిలో 13,02,000 ఖాతాలను ఎలాంటి ఫిర్యాదులు రాకముందే బ్యాన్ చేయడం విశేషం. తమ ప్లాట్‌ఫాం వేదికగా ఇతర యూజర్లకు ఇబ్బందులు, వేధింపులు ఎదురుకాకముందే అనుమానిత ఖాతాలను గుర్తించి వాటిని వాట్సాప్ బ్యాన్ చేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో అకౌంట్ సపోర్ట్, బ్యాన్ అభ్యర్థనలు, ప్రోడక్ట్ సపోర్ట్, భద్రతా ఆందోళనల వంటి వివిధ అంశాలపై 10,554 యూజర్ రిపోర్ట్స్‌ను కంపెనీ స్వీకరించింది.

## అమూల్ బాటలోనే మదర్ డెయిరీ లీటరు పాలపై రూ.2 పెంపు




ప్రముఖ పాల ఉత్పత్తుల సంస్థ మదర్ డెయిరీ మళ్లీ పాల ధరలు పెంచేసింది అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు మదర్ డెయిరీ సోమవారం తెలిపింది. గత 15 నెలలుగా ఇన్‌పుట్ కాస్ట్ పెరగడంతో పాల ధరలు పెంచక తప్పలేదని పేర్కొంది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం నుంచే (జూన్ 3) అమల్లోకి వస్తాయని తెలిపింది. తాజా పెంపుతో టోకెన్ మిల్క్ (బల్క్ వెండెడ్ మిల్క్) లీటర్ ధర రూ.2 పెరిగి రూ.52 నుంచి రూ.54కు చేరింది. అదే సమయంలో టోన్డ్ మిల్క్ లీటర్ ధర రూ.54 నుంచి రూ.56కు, ఆవు పాల ధర రూ.56 నుంచి రూ.58కి, ఫుల్ క్రీమ్ మిల్క్ ధర రూ.66 నుంచి రూ.68కి, గేదె పాలు లీటరు ధర రూ.70 నుంచి రూ.72కు డబుల్ టోన్డ్ మిల్క్ ధర రూ.48 నుంచి రూ.50కి పెరిగింది. మరోవైపు గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ పాల ధరలను పెంచేసిన విషయం తెలిసిందే. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్‌తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆదివారం ప్రకటించింది. అమూల్ బాటలోనే మదర్ డెయిరీ కూడా పాల ఉత్పత్తులను తాజాగా పెంచింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో రెండు సంస్థలు పాల ధరలను పెంచడం గమనార్హం.

## ఎగ్జిట్ పోల్స్ జోష్.. భారీ లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు





ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ దేశంలో మూడోసారి అధికారంలోకి వస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాలతోప్రారంభమయ్యాయి. మోదీ వేవ్ తో సూచీలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. రికార్డు స్థాయిలో పరుగులు పెడుతున్నాయి. సోమవారం ఉదయం సెన్సెక్స్ ఏకంగా 2,000 పాయింట్లకు పైగా లాభంతో ట్రేడింగ్ మొదలుపెట్టగా.. నిఫ్టీ ఆరంభంలోనే 600 పాయింట్లకు పైగా పుంజుకుంది. ప్రస్తుతం సెన్సెక్స్ 2,082 పాయింట్లు పెరిగి రూ. 76,043 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక నిఫ్టీ 650 పాయింట్లు లాభపడి 23,175 వద్ద కొనసాగుతోంది. అంతకుముందు సెన్సెక్స్ 76,738.89 దగ్గర, నిఫ్టీ 23,338.70 వద్ద రికార్డు గరిష్టాన్ని నమోదు చేశాయి. ఇక డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83 వద్ద ప్రారంభమైంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకింగ్ షేర్లు భారీ లాభాల్లో ఉన్నాయి. పవర్ గ్రిడ్, అదానీ పోర్ట్స్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్ అండ్ టీ, ఎన్టీపీసీ, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఎం అండ్ ఎం, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టాటా మోటార్స్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రియలన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఈ స్టాక్స్ 3 నుండి 7 శాతం లాభాలబాటలో ఉన్నాయి.

## ఫలితాలే దిక్సూచి



గత వారం దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలనే చవిచూశాయి. లోక్‌సభ ఎన్నికల భయాల నడుమ మదుపరులు లాభాల స్వీకరణకే పెద్దపీట వేశారు. దీంతో అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,449.08 పాయింట్లు క్షీణించి 73,961.31 వద్ద స్థిరపడింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 426.40 పాయింట్లు పతనమై 22,530.70 దగ్గర నిలిచింది. ఈ క్రమంలో ఈ వారం కూడా సూచీలు నష్టాలనే మూటగట్టుకోవచ్చన్న అంచనాలున్నాయి. మంగళవారం ఎన్నికల ఫలితాలు రానుండటంతో ఒడిదొడుకులకూ వీలున్నదని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు. గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు ఈ వారం కూడా మార్కెట్లను నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 22,100 పాయింట్ల స్థాయి కీలకం. దీనికి దిగువన ముగిస్తే 21,900 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 23,000-23,200 మధ్యకు నిఫ్టీ వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# ఆడవాళ్లలోనే ఆ ముప్పు



పురుషులతో పోలిస్తే మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువని అనేక అధ్యయనాలు తేల్చాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌తోపాటు యురోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ సంస్థ కూడా.. ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. మహిళల్లో ఈ హృద్రోగ కేసులు పెరుగుతున్నాయి. వయసు పైబడటం, హార్మోన్ల ప్రభావం అతివల గుండెను బలహీనపరుస్తున్నాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక రుగ్మతలు.. మహిళల్లో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నదట. రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం వల్ల రక్త నాళాలు దెబ్బతింటాయి. ఫలితంగా రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడి స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. 55 ఏళ్లు దాటినవాళ్లలో గుండెజబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటున్నదట. మెనోపాజ్ సమయంలో వచ్చే హార్మోన్ మార్పుల వల్ల.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ లెవెల్స్ తగ్గడం కూడా.. రక్తనాళాల్లో వాపు, అధిక రక్తపోటుకు కారణం అవుతుంది. ఇక.. పురుషులతో పోలిస్తే మహిళల రక్త ధమనులు ఇరుకుగా ఉంటాయట. ఫలితంగా వారిలో బీపీ పెరిగి.. గుండెపోటుకు దారి తీస్తుంది. వీటితోపాటు ఊబకాయం, మానసిక ఒత్తిడి, నిరాశ వంటివి కూడా ఆడవాళ్లలో హార్ట్ ఎటాక్స్ రావడానికి కారణం అవుతున్నాయి. అలాగే బ్రోకెన్ హార్ట్ సింద్రోమ్, గర్భధారణ సమస్యలు లాంటి పరిస్థితులు కూడా.. గుండె జబ్బుల ప్రమాదానికి దోహదం చేస్తున్నాయి.

**లక్షణాలు వేరుగా..**

పురుషులతో పోలిస్తే.. మహిళల్లో గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటున్నాయని హృద్రోగ నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, వికారం, తల తిరగడం, చలి చెమటలు పట్టడం.. కామన్‌గా కనిపించే లక్షణాలు. వీటితోపాటు ఆడవాళ్లలో మెడ, దవడ, గొంతు, కడుపుతోపాటు వీపుసహా వివిధ భాగాల్లో నొప్పిలాంటి లక్షణాలు ఉంటున్నాయట. వాంతులు, వికారం వంటివీ కనిపిస్తున్నాయట. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి తప్పక తినండి




అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

# విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు ఓ పెట్టుబడిః రేవంత్ రెడ్డి





తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లతోపాటు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచి పండుగలా!



ఓ ఊరిలో పాముకాటుతో ఒకాయన చనిపోయాడట. కొందరు సావు కాడికిపోయి.. 'పాము ఏడ కరిచింది? కన్ను కింద కరిచిందా.. ఇంకా నయం కన్ను మీద కరవలేదు. కన్నుపోతుండె' అని వారు అన్నరట. మనిషే సచ్చిపోయిండు. ఇక పాము ఏడ కరిస్తే ఏంది? ఆడ కరిస్తే కన్ను పోతుండె.. ఈడ కరిస్తే కాలుపోతుండె అనడంలో అర్థం ఉందా? కేసీఆర్ అప్పట్లో చెప్పే ఈ కథ లెక్కనే ఉన్నది కాంగ్రెస్ పాలకుల పనితీరు. ఇంకా చెప్పాలంటే సంపినోడే సావుకాడికి పోయి సావు డప్పు కొట్టినట్టు ఉంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ పాలమూరును నిర్లక్ష్యం చేసిందే కాంగ్రెస్ పార్టీ. పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్నా సాగు నీళ్లు అందించలేని అసమర్థత కాంగ్రెస్ పాలకులది. ఉమ్మడి ఏపీని 40 ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రాజెక్టులు నిర్మించి పాలమూరుకు నీళ్లివ్వలేకపోయింది. ఏటికేడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని సాగదీసే చరిత్ర ఉన్న హస్తం పాలకులు నేడు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోతున్నారు. నాటి కాంగ్రెస్ పాలకుల చేతకాని పాలనే పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు తెచ్చిపెట్టింది. నేటి పాలకులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. అంతేకాదు, 'పాలమూరు మాదిగలు డప్పులు కొట్టాలె.. మనది మాదిగల జిల్లా' అంటూ ముఖ్యమంత్రి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఎన్ని జన్మలెత్తినా కాంగ్రెస్ పార్టీ పాలమూరుకు చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం లభించదు. సకలజనుల వనరులను సర్వనాశనం చేసి, జలహారతులిచ్చి 'మా నీళ్లు తీసుకుపోండి' అని నీళ్ల దోపిడీకి సహకరించిన పార్టీ మళ్లీ అందలమెక్కడం మన ఖర్మ. నాటి పరాయి పాలనలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి, జల వనరులు సృష్టించిన మనీషి కేసీఆర్. సాగు, తాగునీరు అందించడమే కాకుండా రైతుబంధు ఇచ్చి రైతన్నల మోములో చిరునవ్వులు పూయించింది కేసీఆర్ సర్కార్. కేసీఆర్ హయాంలో పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో గ్రామ దేవతలను కొలుస్తూ దాదాపు 40 ఏండ్ల తర్వాత పెద్దావర పండుగను రైతాంగం ఘనంగా జరుపుకొన్నది. ఆ సంబరాలు ఎంతో కాలం ఉండవంటూ మార్పు అనే పేరుతో వచ్చిన కాంగ్రెస్ సకల విధ్వంసాలు సృష్టిస్తున్నది. ఆనాటి రోజులు తెస్తామని చెప్పినట్టే నాటి నిర్లక్ష్యపు పాలన మళ్లీ తీసుకొచ్చింది నయవంచక కాంగ్రెస్. తాను పాలమూరు బిడ్డనని, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తానని చెప్పి ఉన్న ప్రాజెక్టును పడావు పెట్టిన్రు. అంతేకాదు, నారాయణపేట– కొడంగల్ ప్రాజెక్టు పేరుతో సగం పాలమూరును మళ్లీ ఎడారి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతాంగాన్ని సకల విధాలుగా ధ్వంసం చేసి రైతు పండుగలంటూ హడావుడి చేస్తున్నారు. అసలెందుకు రైతు పండుగలు జరుపుతున్నట్టు? పచ్చబడ్డ పాలమూరును ఎండబెట్టినందుకా? జాతీయ హోదా తీసుకొస్తానని చెప్పి ప్రాజెక్టును పడావు పెట్టినందుకా? రైతు భరోసా ఇస్తనని చెప్పి కనీసం రైతుబంధు ఇవ్వలేకపోతున్నందుకా? బోనస్‌ను బోగస్ చేసినందుకా? పాలమూరు బిడ్డకు ఒకింత ప్రేమ ఎక్కువ ఉంటదని నమ్మిన ప్రజలను నట్టేట ముంచినందుకా? పండుగలను దండుగ చేసి ప్రచార ఆర్భాటాల కోసం పండుగలు చేస్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. పుట్టిన గడ్డకు సేవ చేసే అవకాశం కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కానీ, పాలమూరు బిడ్డ మాత్రం వచ్చిన అవకాశాన్ని కృష్ణానది పాల్జేశారు. ఈ ఏడాదికాలంలో పాలమూరుకు ఒరిగిందేమిటి? ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మానుకొని, పాలనపై దృష్టిపెడితే కనీసం పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టినవారు అవుతారు.

# నచ్చినోళ్లపైనే దోమల దాడి



రాజమౌళి సినిమాలో.. విలన్‌ను టార్గెట్ చేసిన 'ఈగ'ను తెగ ఎంజాయ్ చేశాం! ఆ 'ఈగ'కు మేమేం తక్కువ కాదంటున్నాయి దోమలు. నలుగురిలో ఒకరిని టార్గెట్ చేయడం వాటికి సరదా! రక్తం రుచి నచ్చితే.. ఎంత అదరగొట్టినా అవి బెదరవు. మన శరీరం నుంచి వెలువడే వాసనలు దోమలకు స్వాగత గీతికలు అవుతాయి. అపరిశుభ్రతే వాటికి మన శరీరంపై దాడిచేసేలా ప్రోత్సహిస్తాయి. అందుకే, ఒకేచోట నలుగురు ఉన్నా.. దోమలు అందరినీ ఒకేలా కుట్టవు. ఒకరిద్దరిపైనే తెగ దాడి చేస్తుంటాయి.

**వాసనలు పసిగట్టి..**

ఒక్కొక్కరి నుంచి వచ్చే చెమటను బట్టి వారి చర్మం వాసన ఒక్కోరకంగా ఉంటుంది. వీటిని బట్టికూడా దోమలు ఆకర్షితమవుతాయి. శరీరం ఎక్కువగా చెమట పడితే.. చర్మంపై ఉండే బ్యాక్టీరియా యాక్టివేట్ అవుతుంది. అది కార్బాక్సిలిక్ యాసిడ్‌ను విడుదల చేస్తుంది. ఈ యాసిడ్ దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. కాబట్టి, వ్యాయామం, శారీరక శ్రమ ఎక్కువగా చేసిన తర్వాత స్నానం చేయడం అవసరం. దీనివల్ల శరీరం శుభ్రపడి, చెమట వాసన తగ్గి.. దోమలు దరిచేరే అవకాశాలు తగ్గుతాయి.

**బ్లడ్ గ్రూప్‌ను బట్టి..**

వాటికి నచ్చిన బ్లడ్‌గ్రూప్ ఉన్నవారినే దోమలు ఎక్కువగా కుడతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ ఎంటమాలజీ నిర్వహించిన ఓ అధ్యయనం తేల్చింది. ఓ పాజిటివ్, ఓ నెగటివ్ బ్లడ్‌గ్రూప్ వ్యక్తులనే దోమలు ఎక్కువగా కుడతాయట. ఆ తర్వాతి స్థానం.. ఏ బ్లడ్ గ్రూప్ వ్యక్తులది. ఈ మూడు బ్లడ్ గ్రూప్‌లు ఉన్నవారితో పోలిస్తే.. మిగతా వారికి దోమల బెడద కాస్త తక్కువగానే ఉంటుందట. అందుకే.. ఓ, ఏ బ్లడ్ గ్రూప్ ఉన్నవారు దోమల నుంచి తప్పించుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 'చలి'తోపాటే దోమలూ విజృంభిస్తాయి. చర్మాన్ని సూదుల్లా గుచ్చి.. రక్తాన్ని పీల్చేస్తుంటాయి. లేనిపోని అనారోగ్యాలకు గురిచేస్తుంటాయి. దోమల్లో 3,500 కన్నా ఎక్కువ జాతులున్నా.. కేవలం ఆడ దోమలు మాత్రమే మనిషిని కుడతాయి. ఎందుకంటే.. ఆడ దోమల్లో గుడ్లు ఎదగాలంటే.. ప్రోటీన్లు అవసరం అవుతాయి. అవి మనిషి రక్తం నుంచే లభిస్తాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. దోమలు కొందరినే టార్గెట్ చేసి వారినే ఎక్కువగా కుడుతుంటాయి. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**కాక్‌టెయిల్ రుచి మరిగి..**

మనిషి మనిషికీ శరీరతత్వంలో కొన్నిమార్పులు కనిపిస్తాయి. శరీరం నుంచి వెలువడే వాసనలు, ఉష్ణోగ్రతలు వేర్వేరుగా ఉంటాయి. వీటితోపాటు వాళ్లు వేసుకునే దుస్తుల రంగులను బట్టికూడా దోమలు మనుషులను టార్గెట్‌గా చేసుకుంటాయని సెయింట్ లూయిస్ (అమెరికా)లోని ట్రైసన్ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు చెబుతున్నారు. కొన్నిజాతుల దోమలు ఈ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయట! వాటి ప్రవర్తన కూడా చాలా వింతగా ఉంటుందని పరిశోధకులు తేల్చారు. మనిషి చర్మం.. కొన్ని రసాయనాలతో కూడిన ప్రత్యేకమైన కాక్‌టెయిల్‌ను వాయు రూపంలో అతి స్వల్పంగా బయటికి విడుదల చేస్తుందట. ఈ కాక్‌టెయిల్ వాసన భిన్నంగా ఉన్నవారి వైపు దోమలు ఎక్కువగా ఆకర్షితం అవుతుంటాయట.

**కార్బన్ డయాక్సైడ్‌తో జాడ..**

మనిషి శ్వాస ద్వారా బయటికి వదిలే కార్బన్ డయాక్సైడ్ కణాలు.. దోమలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. వీటిద్వారా 30 అడుగుల దూరం నుంచే.. దోమలు మనిషి జాడను గుర్తిస్తాయి. అంతేకాదు.. కార్బన్ డయాక్సైడ్ విడుదలయ్యే రేటును బట్టికూడా ఆకర్షణ ఆధారపడి ఉంటుందట. గర్భిణులు, వ్యాయామాలు ఎక్కువగా చేసేవారు, జీవక్రియ రేట్లు అధికంగా ఉండేవారి నుంచి ఎక్కువ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంటుంది. అందుకే.. వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉంటుంది.

**ముదురు రంగులేస్తే.. మూడినట్టే!**

ఓ అధ్యయనం ప్రకారం.. నారింజ, ఎరుపు రంగుల తరంగ దైర్ఘ్యాలకు దోమలు ఎక్కువ ఆకర్షితం అవుతుంటాయని తేలింది. దోమలకు స్పష్టమైన చూపు ఉండదనీ, అందుకే కొన్ని ప్రత్యేక రంగులను మాత్రమే అవి గుర్తించగలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, లేత రంగుల దుస్తులను ధరిస్తే.. దోమల బెడద నుంచి తప్పించు కోవచ్చని సూచిస్తున్నారు

**వేడివేడిగా..**

దోమలు వేడి వాతావరణాన్ని ఇష్టపడతాయి. మనిషి శరీర ఉష్ణోగ్రతను బట్టికూడా వారిని కుట్టాలా? వద్దా? అనేది దోమలు నిర్ణయించుకుంటాయట. ఇక సువాసనలు వెదజల్లే సబ్బులు వాడేవాళ్లను కూడా దోమలు ఎక్కువగా కుడతాయి. ఆ సబ్బుల్లోని సువాసనల ప్రభావం.. చర్మంపై చాలాసేపటి వరకు ఉంటుంది. అది దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. అందుకే.. చలికాలంలో అలాంటి సబ్బులను వాడకుండా ఉంటే మంచిదని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

# రాజస్థాన్?లో ఈ ప్రదేశాలు ఔరా అనిపిస్తాయి ఒక్కసారైన చూడాలి



దేశంలో అత్యధిక వేడి ప్రాంతం రాజస్థాన్.. థార్ ఎడారి లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత ఉష్ణోగ్రత కలిగి అయినప్పటికీ.. రాజస్థాన్ సహజ సౌందర్యం చాలా మంది ప్రయాణికులను ఆకర్షిస్తుంది. రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలు వర్షాకాలం లేదా శీతాకాలంలో మరింత అందంగా మారుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం రండి. మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

1 / 5

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

2 / 5

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

3 / 5


జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.


జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.


4 / 5

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.







# హిందూ మహాసముద్రం చైనాను ఎదుర్కోవడానికి భారత్ ఇక్కడ బలాన్ని పెంచుకుంటోందా ?

## ప్రధాని నరేంద్ర మోదీ ముంబయిలోని మజగావ్ డాక్‌యార్డ్ నుంచి మూడు యుద్ధ నౌకలను కమీషన్ చేశారు






జలాంతర్గామి ఐఎన్ఎస్ వాగ్షీర్, యుద్ధ నౌకలు ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి పీ17ఏతో సహా మూడు యుద్ధనౌకలను భారత్ ఇటీవల ప్రారంభించింది. హిందూ మహాసముద్రంలో పెరుగుతున్న చైనా ఉనికికి ఇది కౌంటర్‌గా భావిస్తున్నారు.భారత సముద్ర వాణిజ్యంలో 95 శాతం హిందూ మహాసముద్రం గుండానే వెళుతోంది. అయితే, ఈ సముద్రంలో పెరుగుతున్న చైనా నౌకాదళ ఉనికి భారత్‌కు సవాళ్లను పెంచింది.ఒకప్పుడు అట్లాంటిక్ మహాసముద్రానికున్న ప్రాధాన్యం ఇపుడు హిందూ మహాసముద్రం వైపు మళ్లిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ సముద్రం అగ్రదేశాల మధ్య పోటీకి కేంద్రంగా మారుతోందన్నారు.“భారత్ తన ప్రయోజనాలను కాపాడుకోవడానికి తన నౌకాదళాన్ని బలోపేతం చేయడంపై శ్రద్ధ చూపుతోంది” అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.ఇటీవల ముంబయిలో ప్రభుత్వ ఆధీనంలో గల మజగావ్ డాక్‌యార్డ్ నుంచి మూడు యుద్ధ నౌకలను కమీషన్ చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ “రక్షణ రంగంలో తయారీ, సముద్ర భద్రతలో గ్లోబల్ లీడర్‌గా ఎదగాలనే భారత ఆకాంక్షను సాకారం చేయడంలో మూడు ప్రధాన యుద్ధనౌకలను ప్రారంభించడం ఒక ముఖ్యమైన ముందడుగు” అని అన్నారు.అయితే హిందూ మహాసముద్రంలో చైనా నౌకా దళానికి సరితూగగల బలాన్ని సమకూర్చుకోవడంలో భారత్ ఎంతవరకు విజయం సాధిస్తుందనేది ఇప్పటికీ ప్రశ్నగానే ఉంది.

### సముద్ర భద్రతలో పెరిగిన భారత్ బలం

కన్వెన్షనల్ సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ వాగ్షీర్ ప్రారంభంతో భారత్ వద్ద ఉన్న జలాంతర్గాముల సంఖ్య 16కి చేరింది. దీంతో హిందూ మహాసముద్రం నుంచి బంగాళాఖాతం వరకు సముద్ర భద్రతలో భారత సామర్థ్యం పెరిగినట్లైంది.అయితే భారత్‌కు ప్రధాన ప్రత్యర్థి అయిన చైనా నౌకాదళం శరవేగంగా బలపడుతుండటంతో హిందూ మహాసముద్ర ప్రాంతంలో పరిస్థితులు సవాళ్లు విసురుతున్నాయని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు.రక్షణ రంగ విశ్లేషకుడు రాహుల్ బేడీ బీబీసీతో మాట్లాడుతూ “భారత పాత నౌకాదళ వ్యవస్థను ఆధునీకరించడం, ప్రస్తుత సామర్థ్య అంతరాన్ని తగ్గించడం కొత్త కమీషనింగ్ లక్ష్యం” అని అన్నారు.“పీ75 స్కార్పియన్ సబ్‌మెరైన్ ప్రాజెక్టును నేవల్ గ్రూప్ ఆఫ్ ఫ్రాన్స్ సహకారంతో నిర్మిస్తున్నారు. ఇది జలాంతర్గామి నిర్మాణ రంగంలో పెరుగుతున్న భారత్ నైపుణ్యాన్ని చాటుతోంది” అని రాహుల్ అభిప్రాయపడుతున్నారు.ఐఎన్ఎస్ వాగ్షీర్ సబ్‌మెరైన్ అనేది కల్వరి (స్కార్పియన్) తరగతికి చెందిన ఆరవ కన్వెన్షనల్ డీజిల్-ఎలక్ట్రిక్ సబ్‌మెరైన్ అని, దీనిని ఫ్రాన్స్ లైసెన్స్‌తో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.పారిస్‌లో జరిగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు ప్రస్తుతం నరేంద్ర మోదీ ఫ్రాన్స్‌లో ఉన్నారు. ఈ సమయంలో మరో మూడు స్కార్పియన్ జలాంతర్గాముల కోసం ఒప్పందం కుదుర్చుకునే అవకాశం ఉంది.హిందూ మహాసముద్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న చైనా నేవీ బలాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం 2022లో దేశీయంగా నిర్మించిన మొట్టమొదటి విమాన వాహక నౌకను ప్రారంభించింది.ప్రస్తుతం భారత్‌లో సేవలు అందిస్తున్న రెండవ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్. మొదటిది సోవియట్ కాలం నాటి ఐఎన్ఎస్ విక్రమాదిత్య. దీనిని హిందూ మహాసముద్రం, బంగాళాఖాతంలో రక్షణ కోసం 2004లో రష్యా నుంచి కొనుగోలు చేశారు.

### జలాంతర్గామి సామర్థ్యాలు



ఇప్పుడు దేశంలో మొత్తం 16 జలాంతర్గాములు ఉన్నాయి. వాటిలో ఆరు ఆధునికమైనవి, 10 జలాంతర్గాములు 29 నుంచి 34 సంవత్సరాల వయస్సు గలవి. వీటిలో రెండు లేదా మూడు రిటైర్‌మెంట్ చేరువగా ఉన్నాయి.గత కొన్నేళ్లుగా మరో ఆరు జలాంతర్గాముల కోసం చర్చలు జరుగుతున్నాయి. మూడు కన్వెన్షనల్ సబ్‌మెరైన్‌ల కోసం రెండు మూడు నెలల్లో ఒప్పందం కుదరవచ్చు.“కొత్తగా ప్రారంభించిన వాగ్షీర్ జలాంతర్గామికి స్వతంత్ర చోదక వ్యవస్థ లేదు. అందుకే అది రెండు మూడు రోజులకు ఒకసారి ఉపరితలంపైకి వస్తుంది” అని రాహుల్ బేడీ చెప్పారు.“ చోదక వ్యవస్థ కారణంగా ఒక కన్వెన్షనల్ సబ్‌మెరైన్ 15 నుంచి 20 రోజుల పాటు నీటి అడుగున పనిచేయగలదు. భారతదేశానికి చెందిన ఆరు జలాంతర్గాములకు ఈ వ్యవస్థ లేదు. దీని కారణంగా అవి సాధారణంగా ప్రతి రెండు మూడు రోజులకోసారి నీటి నుంచి పైకి రావాలి” అని అన్నారు.“ఐఎన్ఎస్ వాగ్షీర్‌లో టార్పెడోల వంటి ఆయుధాలు ఇంకా అమర్చలేదు. 2017-18లో టార్పెడోల ఒప్పందం రద్దయింది. వాస్తవానికి, వీఐపీ హెలికాప్టర్‌లను తయారు చేసే వెస్ట్‌ల్యాండ్ కంపెనీ టార్పెడోలను తయారు చేసేది. సబ్‌మెరైన్‌ను తదనుగుణంగా రూపొందించాల్సి ఉంది. కానీ వెస్ట్‌ల్యాండ్ స్కామ్ తర్వాత ఒప్పందం రద్దు కావడంతో ఈ ఒప్పందం మరుగునపడింది. ఇప్పుడు జలాంతర్గామిని కమీషన్ చేశారు. కానీ టార్పెడోలైతే లేవు” అని రాహుల్ అన్నారు.రక్షణ రంగానికి సంబంధించిన నిర్ణయాల్లో జాప్యం భారత నౌకాదళ అభివృద్ధికి అతిపెద్ద అవరోధమని రాహుల్ బేడీ అభిప్రాయపడ్డారు.

### భారత నేవీకి అడ్డంకులు

సాధారణంగా పాకిస్తాన్, చైనా వంటి ప్రత్యర్థి దేశాలతో సుదీర్ఘ సరిహద్దు ఉండటం వల్ల భారత్ తన భూ సరిహద్దులపై ఎక్కువ దృష్టి పెట్టాల్సి వస్తోంది.రాహుల్ బేడీ మాట్లాడుతూ “లద్దాఖ్ వంటి భూ సరిహద్దులు లేదా పాకిస్తాన్‌తో ఉన్న నియంత్రణ రేఖపై ఎక్కువ దృష్టి ఉంది. సముద్ర సరిహద్దుపై అదే శ్రద్ధ చూపలేదు. ప్రభుత్వాలు కూడా దృష్టి పెట్టలేదు. . ఎక్కువ నిధులు ఇవ్వలేదు” అని అన్నారు.ఇది కాకుండా, రక్షణ సంబంధిత పరికరాల తయారీలో భారత్ ఇప్పటికీ చైనా కంటే చాలా వెనుకబడి ఉంది.“ఇటీవల ఇండియా ప్రారంభించిన జలాంతర్గాములు, యుద్ధనౌకలు, డిస్ట్రాయర్లను తయారుచేయడానికి మూడు నుంచి నాలుగు సంవత్సరాలు పట్టింది. చైనాలో ఉత్పత్తి చాలా వేగంగా ఉంది. ఒక ఫ్రిగేట్ లేదా డిస్ట్రాయర్‌ను నిర్మించడానికి చైనా గరిష్టంగా 10 నెలలు లేదా 12 నెలలు తీసుకుంటోంది. అణు జలాంతర్గామిని సంవత్సరంలోపు నిర్మించగల సామర్థ్యం వారికి ఉంది” అని రాహుల్ చెప్పారు.ఉత్పత్తిలో జాప్యంపై న్యూక్లియర్ సబ్‌మెరైన్‌లను ఉదహరిస్తూ “భారత నేవీ రెండు అణు జలాంతర్గాములను మెయింటెయిన్ చేస్తోంది. దేశ అణు కార్యక్రమం 1974లో ప్రారంభమైంది. అయితే, మొదటి న్యూక్లియర్ సబ్‌మెరైన్ నౌకాదళంలో చేరడానికి 2016 వరకు పట్టింది.” అని వివరించారు.ఇక, రెండో అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిఘాత్‌ను 2024 ఆగస్టులో ప్రారంభించారు.


### చైనా, భారత్ నేవీల మధ్య ‘భారీ వ్యత్యాసం’ ఉందని రాహుల్ బేడీ అంటున్నారు.

“చైనాకు నీటి పైన, దిగువన 600 యుద్ధనౌకలున్నాయి. వారికి మూడు విమాన వాహక నౌకలు, 50 జలాంతర్గాములు ఉన్నాయి. ఇందులో అణు జలాంతర్గాములు 15 . అదే సమయంలో భారత నేవీ వద్ద దాదాపు 145 యుద్ధనౌకలున్నాయి. గత ఐదేళ్లలో చైనా నేవీ గణనీయంగా విస్తరించింది. గల్ఫ్ ప్రాంతంలో పాకిస్తాన్‌లోని గ్వాదర్ నౌకాశ్రయం నుంచి హిందూ మహాసముద్రంలో శ్రీలంకలోని హంబన్‌తోట నౌకాశ్రయం నుంచి అది పని చేస్తుంది. మియన్మార్‌లో కూడా వారికి ఉనికి ఉంది. ఇది కాకుండా మాల్దీవులు, బంగ్లాదేశ్‌లోనూ వారి ప్రభావం ఉంది” అని రాహుల్ గుర్తుచేస్తున్నారు.ఒక విధంగా భారత నేవీని అన్ని వైపుల నుంచి చైనా నేవీ చుట్టుముట్టిందని ఆయన అభిప్రాయపడ్డారు.భారత నేవీ కూడా చైనా ఉనికి, దాని నుంచి ముప్పు పెరుగుతోందని నమ్ముతోంది.చైనా తన పాత సామ్రాజ్య కాలంలో నియంత్రించిన ప్రాంతాలపై మళ్లీ ఆధిపత్యం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఉందని రాహుల్ అభిప్రాయపడ్డారు.“చైనా త్రివిధ దళాలలో నౌకాదళం పురాతన రక్షణ వ్యవస్థ అని గుర్తుంచుకోవాలి. ఇతర రెండు సైన్యాల కంటే దాని ప్రాముఖ్యత ఎక్కువ. రక్షణ బడ్జెట్‌లో దానికే చాలా ఎక్కువ వాటా ఉంది. అదే సమయంలో భారత బడ్జెట్‌లో నౌకాదళం వాటా మిగిలిన రెండు సైన్యాలతో పోలిస్తే చాలా తక్కువ” అని ఆయన గుర్తుచేశారు.

### హిందూ మహాసముద్రం ఎందుకంత ముఖ్యం?

వార్తాసంస్థ ఏపీ ప్రకారం.. భారత సముద్ర వాణిజ్యంలో 95 శాతం హిందూ మహాసముద్రం ద్వారానే జరుగుతుంది. ప్రపంచంలోని సముద్ర వాణిజ్యంలో 70 శాతం తూర్పు నుంచి పడమరకు, అక్కడి నుంచి తూర్పుకు కూడా ఈ ప్రాంతం గుండానే సాగుతుంది.అందుకే హిందూ మహాసముద్ర ప్రాంతానికి చాలా వ్యూహాత్మక ప్రాముఖ్యత ఉందని, రాబోయే కాలంలో దాని ప్రాముఖ్యత మరింత పెరుగుతుందని రాహుల్ బేడీ అంటున్నారు.ఈ ప్రాంతంలో అమెరికా ఆధిపత్యం చెలాయించడం చైనాకు ఇష్టం లేదు. ప్రస్తుతం అమెరికా నేవీకి 12 విమాన వాహక నౌకలున్నాయి. ఇవి సముద్ర శక్తి పరంగా చాలా ముఖ్యమైనవి.ఈ ప్రమాదాన్ని ఎదుర్కొనేందుకు చైనా క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసిందని, దీనిని ఏడీ (ఏరియా డినైయల్ మిసైల్ ) టెక్నాలజీ అంటారని రాహుల్ తెలిపారు.“ఈ వ్యవస్థను భూమిపై అమర్చారు, దాని పరిధి 300 నుంచి 500 కిలోమీటర్లుంటుంది. ఇది యూఎస్ విమాన వాహక నౌకలను భయపెడుతుంది. ఎందుకంటే అవి తగిలితే వాహక నౌకలు నాశనమవుతాయి. చైనా కూడా ఈ వ్యవస్థను పాకిస్తాన్‌కు ఇస్తోంది. ఇది భారతదేశానికి కూడా సమస్యలు తెచ్చిపెడుతోంది” అని తెలిపారు.“ పాకిస్తాన్‌కు చైనా జలాంతర్గాములను కూడా ఇస్తోంది. దీని కారణంగా పాకిస్తాన్ నౌకాదళ సామర్థ్యం పెరిగింది. ఇది పాకిస్తాన్ నేవీలో మొదటి చైనా-మేడ్ సబ్‌మెరైన్. ఎయిర్ ఇండిపెండెంట్ ప్రొపల్షన్ సిస్టమ్ కారణంగా భారత కన్వెన్షనల్ సబ్‌మెరైన్‌తో పోలిస్తే పాకిస్తాన్ నేవీ సామర్థ్యం కొద్దిగా పెరిగినట్లయింది. గత 18 సంవత్సరాలుగా ఇండియన్ నేవీ ఈ వ్యవస్థను ఇన్‌స్టాల్ చేయడంపై చర్చిస్తోంది. ఇంకా నిర్ణయం తీసుకోలేదు” అని అన్నారు.“భారత రక్షణ మంత్రిత్వ శాఖ కొనుగోలు నిర్ణయాలు తీసుకోవడానికి సుదీర్ఘ ప్రక్రియ పాటిస్తోంది. ఇది నౌకాదళ అభివృద్ధిని బాగా ప్రభావితం చేస్తోంది. దేశం నిర్ణయాత్మక ప్రక్రియను వేగవంతం చేయాల్సి ఉంటుంది” అని రక్షణ రంగ నిపుణులు రాహుల్ బేడీ సూచించారు.

# ట్రంప్ సొంతం చేసుకుంటానంటున్న ఈ ప్రాంతం అసలు ఎవరిది? చరిత్ర ఏం చెబుతోంది



గాజా స్ట్రిప్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నానని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ గతవారం ప్రతిపాదించారు. స్ట్రిప్‌ను అభివృద్ధి చేసి, దానిని ‘రివేరా ఆఫ్ మిడిల్ ఈస్ట్’గా మార్చాలనుకుంటున్నట్లు కూడా ఆయన అన్నారు.పాలస్తీనియన్లను శాశ్వతంగా ఈజిప్ట్, జోర్డాన్‌లకు ‘తరలించాలి’ అని ఆయన గతంలో సూచించారు. తాజాగా ఈ ప్రతిపాదనలు చేశారు.ఆ వెంటనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ సహా ప్రపంచ దేశాల నాయకులు ట్రంప్ ప్రతిపాదనలను ఖండించారు. మరోవైపు గాజా అమ్మకానికి లేదంటూ ఆ ప్రాంతానికి చెందిన నేతలు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో అసలు గాజా ప్రాంతం ఎవరిది, దాని చరిత్ర ఏంటి? తెలుసుకుందాం.వాస్తవానికి, 2007 నుంచి గాజాలో హమాస్ పాలన ఉంది. అంతకుముందు సంవత్సరమే, ఆక్రమిత ప్రాంతాల్లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికల్లో హమాస్ గెలిచింది. తన ప్రత్యర్థి ఫతాను ఈ భూభాగం నుంచి బహిష్కరించిన తర్వాత, గాజాలో తన అధికారాన్ని బలోపేతం చేసుకుంది హమాస్.ఇజ్రాయెల్, అమెరికా సహా కొన్ని పాశ్చాత్య దేశాలు టెర్రరిస్ట్ సంస్థగా పిలుస్తున్న ఈ సంస్థ నియంత్రణలోనే గాజా స్ట్రిప్ ఉంది.ఇజ్రాయెల్, ఈజిప్ట్, మరోవైపు మధ్యధరా సముద్రం హద్దులుగా ఉండే 41 కిలోమీటర్ల పొడవు, 10 కిలోమీటర్ల వెడల్పైన భూభాగం ఇది.ఆ తర్వాతి కాలంలో హమాస్ - ఇజ్రాయెల్ మధ్య ఎన్నోసార్లు ఘర్షణలు జరిగాయి. ప్రతిసారీ ఇరువైపులా ఎంతోమంది చనిపోయారు. వారిలో గాజాకి చెందిన పాలస్తీనియన్లే ఎక్కువ.2023 అక్టోబర్ 7న హమాస్ ఫైటర్లు గాజా వైపు నుంచి ఇజ్రాయెల్‌పై దాడులు చేశారు.

ఇజ్రాయెల్‌లో దాదాపు 1200 మందిని చంపేసి, 250కి పైగా మందిని బందీలుగా తీసుకెళ్లారు. ఫలితంగా, గాజాలో ఇజ్రాయెల్ భారీ సైనిక దాడి చేసింది. ఈ సైనిక దాడి 15 నెలల పాటు కొనసాగింది. హమాస్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం, 47,540 మంది చనిపోయారు. వారిలో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులు.ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాజా యుద్ధాన్ని నిలువరించేందుకు, ఎన్నో ప్రయాసలకోర్చి నెలల తరబడి జరిగిన పరోక్ష చర్చల తర్వాత, 2025 జనవరిలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరుపక్షాలూ అంగీకరించాయి.యుద్ధానికి ముగింపు పలకడంతో పాటు ఇజ్రాయెల్ వద్ద ఉన్న పాలస్తీనియన్ ఖైదీల విడుదల, దానికి బదులుగా హమాస్ వద్దనున్న బందీలను విడిపించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగింది.1948లో ఇజ్రాయెల్ ఏర్పడడానికి ముందు గాజా బ్రిటిష్ వలస పాలనలో ఉండేది. ఇజ్రాయెల్ స్వతంత్ర దేశంగా ప్రకటించిన మరుసటి రోజు, ఐదు అరబ్ దేశాల సైన్యాలు దానిని చుట్టుముట్టి, దాడులు చేశాయి. 1949లో యుద్ధ విరమణ ఒప్పందంతో పోరాటం ముగిసే నాటికి, ఇజ్రాయెల్ చాలా భూభాగాన్ని తన నియంత్రణలోకి తెచ్చుకుంది.అయితే, ఒప్పందం జరిగేనాటికే గాజా స్ట్రిప్‌ను ఈజిప్ట్, వెస్ట్ బ్యాంక్, తూర్పు జెరూసలేంను జోర్డాన్, పశ్చిమ జెరూసలేంను ఇజ్రాయెల్ ఆక్రమించుకున్నాయి.1967 యుద్ధంలో ఈజిప్టును గాజా నుంచి తరిమేసి, స్ట్రిప్‌ను ఇజ్రాయెల్ ఆక్రమించింది. సెటిల్‌మెంట్లు నిర్మించి, పాలస్తీనా ప్రజలను సైనిక పాలనలో ఉంచింది.2005లో ఇజ్రాయెల్ తనంతట తానుగా గాజా నుంచి దళాలను, అక్కడ స్థిరనివాసం ఏర్పరచుకున్న తమవారిని ఉపసంహరించుకుంది. అయినప్పటికీ.. బోర్డర్, వైమానిక స్థావరం, తీరప్రాంతంపై తన పట్టును నిలుపుకుంది. తద్వారా ప్రజల కదలికలు, సరుకుల రాకపోకలపై నియంత్రణ సాధించింది.ఇప్పటికీ గాజాను ఇజ్రాయెల్ ఆక్రమిత భూభాగంనే ఐక్యరాజ్యసమితి పరిగణిస్తోందంటే, ఇజ్రాయెల్ నియంత్రణ ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.2006లో జరిగిన పాలస్తీనా ఎన్నికల్లో హమాస్ గెలిచింది. ఆ మరుసటి సంవత్సరం తీవ్ర ఘర్షణల తర్వాత, తన ప్రత్యర్థులను హమాస్ ఈ ప్రాంతం నుంచి తరిమేసింది.దానికి ప్రతిస్పందనగా ఇజ్రాయెల్, ఈజిప్ట్‌లు దిగ్బంధనం చేశాయి, ఇజ్రాయెల్ వీలైనంత మేర భూభాగాన్ని నియంత్రణలోకి తీసుకుంది.ఆ తర్వాతి కాలంలో, హమాస్ - ఇజ్రాయెల్ మధ్య 2008-09, 2012, 2014 ఘర్షణలతో సహా ఎన్నోసార్లు తీవ్రమైన ఘర్షణలు జరిగాయి. 2021 మే నెలలో ఇరువర్గాల మధ్య భారీ ఘర్షణ చోటుచేసుకుంది. అది 11 రోజుల తర్వాత కాల్పుల విరమణ ఒప్పందంతో ముగిసింది.ఐక్యరాజ్యసమితి ప్రకారం, ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో భారీగా చమురు, సహజవాయువు నిక్షేపాలున్నాయి. యునైటెడ్ నేషన్స్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ 2019లో విడుదల చేసిన నివేదికలో, ఈ ప్రాంతంలో 3 బిలియన్ బ్యారెళ్లకు పైగా నిక్షేపాలు ఉండొచ్చని అంచనా వేసింది.

“ఆక్రమిత పాలస్తీనా భూభాగం, వెస్ట్ బ్యాంక్‌లోని కొంత ప్రాంతం , మధ్యధరా సముద్ర తీరంలో రిజర్వాయర్ల కంటే పెద్దస్థాయిలో చమురు, సహజవాయువు నిక్షేపాలున్నాయని జియాలజిస్టులు, నేచురల్ రిసోర్సెస్ ఎకనమిస్టులు నిర్ధరించారు” అని నివేదికలు చెబుతున్నాయి.ఇది మధ్యధరా సముద్రంలోని లెవాంట్ బేసిన్‌లో నూతనంగా గుర్తించిన చమురు, సహజ వాయువు నిక్షేపాలను సూచిస్తోంది. ఇవి “(2017 నాటి ధరల్లో) 453 బిలియన్ డాలర్ల నికర విలువ చేసే 1.7 బిలియన్ బ్యారెళ్ల సహజ వాయువు, 71 బిలియన్ డాలర్లు విలువ చేసే చమురు నిక్షేపాలు” ఉన్నట్లు పేర్కొంటున్నాయి.చమురు, సహజవాయువు నిక్షేపాలను వెలికితీయడానికే ట్రంప్ ఈ ప్రతిపాదనలు చేసి ఉండొచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు. లేదు, ఆర్థిక ప్రయోజనాల కంటే రాజకీయపరమైన ప్రయోజనాల కోసమే ట్రంప్ ఆసక్తి చూపిస్తున్నట్లు మరికొందరు వాదిస్తున్నారు.గాజాకు చెందిన ఆర్థిక నిపుణులు మహెర్ తబా మాట్లాడుతూ, “గాజా కంటే ఎక్కువ మొత్తంలో చమురు, గ్యాస్ నిక్షేపాలున్న గల్ఫ్, ఇతర దేశాలు చాలా ఉన్నాయి. గాజాపై ట్రంప్ దృష్టి పెట్టడానికి రాజకీయపరమైన కారణాలకే ఎక్కువ అవకాశముంది” అన్నారు.గతంలో ఇజ్రాయెల్‌కు అమెరికా రాయబారిగా పనిచేసిన డెన్నిస్ రాస్ బీబీసీతో మాట్లాడుతూ, డోనల్డ్ ట్రంప్ గాజా సంక్షోభాన్ని “రియల్ ఎస్టేట్ సమస్య”గా చూస్తున్నారని అన్నారు.“ఎప్పుడూ పేదరికంలో ఉన్న ఈ ప్రాంతాన్ని మేం మార్చేస్తాం” అనే ఉద్దేశమే ఈ ప్రతిపాదనల్లో ఎక్కువగా కనిపిస్తోందని తాను భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

# ఇజ్రాయెల్ బందీల విడుదలను నిలిపివేసిన హమాస్

**ఇజ్రాయెల్ బందీలను విడుదల వాయిదా**

**ఇజ్రాయెల్ బందీల విడుదలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు హమాస్ సాయుధ విభాగం ప్రకటించింది.**



శనివారం ముగ్గురు బందీలను విడుదల చేయాల్సి ఉండగా వారి విడుదల వాయిదా పడింది.తదుపరి ప్రకటన వచ్చేవరకు బందీల విడుదల ఉండబోదని హమాస్ వెల్లడించింది.‘గత మూడు వారాల్లో హమాస్ నాయకత్వం తమ శత్రువులు కాల్పుల విరమణ ఒప్పందంలోని అంశాలకు కట్టుబడడంలో విఫలం కావడాన్ని, ఉల్లంఘనలను గమనించింది.నిరాశ్రయులు తిరిగి ఉత్తర గాజాకు వస్తుంటే వారిపై కాల్పులు జరపడం.. మానవతా సాయం రాకుండా అడ్డుకోవడం వంటి ఉల్లంఘనలు జరిగాయి.ఈ కారణాల వల్ల శనివారం(ఫిబ్రవరి 15న) జియానిస్ట్ ఖైదీల విడుదలను వాయిదా వేస్తున్నాం” అని హమాస్ తన ప్రకటనలో పేర్కొంది.అన్నిటికీ సిద్ధంగా ఉన్నాం: ఇజ్రాయెల్ హమాస్ నిర్ణయంపై ఇజ్రాయెల్ స్పందించింది. ఆ దేశ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ దీనిపై ఒక ప్రకటన విడుదల చేశారు.‘బందీల విడుదల, కాల్పుల విరమణ ఒప్పందాలను హమాస్ ఉల్లంఘించింది.గాజాలో ఎలాంటి పరిణామాలు జరిగినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఐడీఎఫ్‌ను అప్రమత్తం చేశాం. అక్టోబర్ 7 ఘటనలాంటిది మళ్లీ జరగనివ్వం’ అన్నారు కట్జ్.ఇప్పటివరకు 16 మంది విడుదల కాల్పుల విరమణ ఒప్పందం ప్రకారం మొత్తంగా 33 మంది ఫస్ట్ ఫేజ్‌లో విడుదల చేయాలి.అందులో 16 మందిని ఇప్పటికే విడుదల చేయగా మరో 17 మందిని విడుదల చేయాల్సి ఉంది.అయితే, ఆ 17 మందిలో 8 మంది ఇప్పటికే మరణించారని ఇజ్రాయెల్ అంటోంది. అంటే 9 మందిని హమ స్ విడుదల చేయాల్సి ఉంది.మరో ఒప్పందాన్ని అనుసరించి హమాస్ అయిదుగురు థాయిలాండ్ పౌరులను విడుదల చేసింది.కాగా 1900 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి కాల్పుల విరమణ ఒప్పందంలో ఇజ్రాయెల్ అంగీకరించింది.దాని ప్రకారం ఇప్పటికే వందల మందిని విడిచిపెట్టింది.మరోవైపు ఒప్పందంలో భాగంగా రెండో దశలో మరింత మంది బందీలను విడిపించేందుకు గాను ఇజ్రాయెల్ బృందం ఒకటి ఖతార్ వేదికగా హమాస్‌తో సంప్రదింపులు జరుపుతోంది.హమాస్ తాజా ప్రకటన ఆ సంప్రదింపులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి.

# ఎనిమిదేళ్ల బాలికను స్కూల్లోనే చంపిన టీచర్, అసలేం జరిగింది?



దక్షిణ కొరియాలోని ఒక ప్రాథమిక పాఠశాలలో ఎనిమిదేళ్ల బాలికను ఒక ఉపాధ్యాయురాలు కత్తితో పొడిచి చంపిన ఘటన ఆ దేశం మొత్తాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది.సెంట్రల్ సిటీ డేజాన్‌లో విద్యార్థినిని కత్తితో పొడిచి చంపినట్లు 40 ఏళ్ల మహిళా టీచర్ అంగీకరించినట్టు పోలీసులు తెలిపారు.స్థానిక కాలమాన ప్రకారం సోమవారం సాయంత్రం 6:00 గంటలకు పాఠశాల భవనంలోని రెండవ అంతస్తులో కత్తిపోట్లతో పడిఉన్న బాలికను గుర్తించారు. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలిక మరణించినట్లు వైద్యులు నిర్ధరించారు.ఉపాధ్యాయురాలు కూడా బాలిక పక్కనే కత్తిపోట్లతో కనిపించారు. అయితే ఆమె తనను తాను గాయపరుచుకుని ఉంటారని పోలీసులు అంటున్నారు.దక్షిణ కొరియా తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ సంగ్-మోక్ మంగళవారం ఈ కేసుపై దర్యాప్తునకు ఆదేశించారు.“ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని” అధికారులను కోరారు.మూసివేసిన పాఠశాల గేటు బాలిక మృతికి నివాళిగా కొంతమంది స్థానికులు పూలు, బొమ్మలను ఉంచారు.డిసెంబర్ 9న ఆ టీచర్ డిప్రెషన్ కారణంగా ఆరు నెలల సెలవు కోరారు, కానీ 20రోజులకే తిరిగి విధుల్లో చేరారు. పని చేయడానికి తగిన ఆరోగ్యంతో ఉన్నట్టు డాక్టర్ చెప్పారని ఆమె తెలిపారని డేజియోన్ విద్యా కార్యాలయం చెప్పింది.ఆమెకు ఆ విద్యార్థినితో ఎలాంటి సంబంధం లేదని అధికారులు తెలిపారు.కొన్ని రోజుల ముందు, ఆ ఉపాధ్యాయురాలు హింసాత్మకంగా ప్రవర్తించారని, తోటి టీచర్ తలని గోడకేసి కొట్టి గాయపరిచినట్టు యాజమాన్యం తెలిపింది. ఆ గొడవ గురించి దర్యాప్తు చేయడానికి సోమవారం ఉదయం విద్యా విభాగం నుంచి ఇద్దరు అధికారులు పాఠశాలను సందర్శించారు. ఆ తరువాతే ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. దక్షిణ కొరియా, డేజియోన్ బస్సు డ్రైవర్ చెప్పడంతో సోమవారం సాయంత్రం విద్యార్థినిని తీసుకెళ్లే బస్సు డ్రైవర్ బాలిక ఇంకా రాలేదని చెప్పిన తరువాత ఈ ఘటన వెలుగుచూసింది.టీచర్ కోలుకున్న తర్వాత ఆమెను విచారిస్తామని పోలీసులు తెలిపారు.సహోద్యోగిపై దాడి చేసిన తర్వాత, విద్యా కార్యాలయం ఆ ఉపాధ్యాయురాలిని సెలవుపై ఉంచి, ఇతర ఉపాధ్యాయులకు దూరంగా ఉంచాలని సిఫార్సు చేసింది. ఆమె ప్రవర్తనను పరిశీలించడానికి వీలుగా ఆమెను వైస్ ప్రిన్సిపాల్ డెస్క్ పక్కన కూర్చోబెట్టారు.డిసెంబర్‌లో సెలవు తీసుకున్నప్పటి నుంచి ఆమె ఎటువంటి తరగతులకు బోధించడం లేదని, ఎనిమిదేళ్ల విద్యార్థినితో ఆమెకు ఎలాంటి సంబంధం లేదని అధికారి తెలిపారు.దక్షిణ కొరియా కఠినమైన తుపాకీ నియంత్రణ చట్టాలున్న సురక్షితమైన దేశం. కానీ ఈ మధ్యకాలంలో అనేక ప్రముఖ నేరాల సహా కత్తిపోట్ల వంటి నేరాలతో సతమతమవుతోంది.“పాఠశాల మనకు సురక్షితమైన స్థలంగా ఉండాలి. ఇలాంటి సంఘటన చూడటం బాధాకరం” అని తాత్కాలిక అధ్యక్షుడు చోయ్ అన్నారు. “తీవ్ర దిగ్భ్రాంతి, వేదనను అనుభవిస్తున్న బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.” అని అన్నారు.

## అమెరికాలో అక్రమ వలసదారులను ఎలా పట్టుకుంటారు, వారిలో ఎవరిని పంపిస్తారు, ఎవరిని వదిలేస్తారు?

అమెరికాలో ‘చట్టవిరుద్ధంగా’ నివసిస్తున్న 104 మంది భారతీయులను ఆ దేశం ఇటీవలే వెనక్కు పంపించింది. ఇందులో గుజరాత్, హరియాణా, పంజాబ్‌లకు చెందిన వారు ఎక్కువగా ఉన్నారు.డోనల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి ‘అక్రమ వలసదారుల’ ఏరివేతపై అమెరికావ్యాప్తంగా చర్యలు ప్రారంభించారు. గత శుక్రవారం అహ్మదాబాద్ విమానాశ్రయంలో కనిపించిన దృశ్యాలు కూడా దీని ఫలితమే.అమెరికా నుంచి ఎవరిని బహిష్కరిస్తున్నారనే దానిపై మైగ్రేషన్ పాలసీ రిపోర్టు కొన్ని వివరాలు వెల్లడించింది.అమెరికాలోని అనధికార వలసదారులను మాత్రమే బహిష్కరిస్తారని చాలామంది భావిస్తున్నారు.అయితే, దేశంలో చట్టబద్ధంగా నివసిస్తూ సిటిజన్‌షిప్ పొందని వలసదారులు కూడా కొన్ని పరిస్థితులలో బహిష్కరణకు గురికావొచ్చు. అనధికారిక వలసదారులు, అక్రమంగా అమెరికా సరిహద్దులోకి ప్రవేశించినవారు, వీసాల గడువు దాటినా దేశంలోనే ఉంటున్న వ్యక్తులను కూడా వారివారి దేశాలకు తిప్పి పంపవచ్చు.తాత్కాలిక వీసాలపై అమెరికాలోకి ప్రవేశించి నిబంధనలను ఉల్లంఘించిన వలసదారులను కూడా బహిష్కరించవచ్చు. ఉదాహరణకు ఉద్యోగం సంపాదించినా ఆ వీసాలో జాబ్ పర్మిట్ లేకపోవడం వల్ల కూడా బహిష్కరణ వేటు పడుతుంది.వలసదారులే కాకుండా అమెరికాలోని గ్రీన్ కార్డ్ హోల్డర్లు, తాత్కాలిక వీసా హోల్డర్లు కూడా బహిష్కరణకు గురికావొచ్చు. అయితే, ఈ కోవలోకి వచ్చే వ్యక్తులు నేరాలకు పాల్పడినట్లు నిరూపణ కావాలి. ఈ నేరాలలో, తాగి వాహనం నడపడం, అనుమతి లేకుండా ఆయుధాలతో దొరికిపోవడం, డ్రగ్స్‌తో తిరగడం, దొంగతనం, హింసాత్మక నేరాలులాంటివి ఉన్నాయి.ఒకటి అమెరికాలో నివసించిన మొదటి ఐదు సంవత్సరాలలో అనైతికంగా భావించే నేరానికి పాల్పడటం. రెండోది, వేరు వేరు కేసుల్లో రెండు లేదా అంతకంటే ఎక్కువ అనైతిక నేరాలకు పాల్పడటం. రెండోదానికి కాలపరిమితి అంటూ ఏమీ లేదు.అయితే, ‘అనైతిక చర్యలతో కూడిన నేరం’ అంటే ఏమిటో స్పష్టమైన నిర్వచనం లేదు. ఈ విషయంపై అమెరికా కోర్టులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నాయి.వీటిలో ‘మోసం, వ్యక్తులు లేదా ఆస్తికి హాని కలిగించే ఉద్దేశం, మరణం లేదా దోపిడీకి కారణమయ్యే ఉద్దేశంతో గాయపరచడం, భార్యాభర్తల మధ్య హింస’ మొదలైన నేరాలు ఉన్నాయి.

తెలంగాణ సేన

బుధవారం 12 - 02 - 2025

## డాలర్లకు భారీ డిమాండ్ ఆల్‌టైమ్ కనిష్ఠానికి రూపీ విలువ

**84.88 వద్దకు పతనం**

**మరో 5 పైసలు క్షీణించిన విలువ**




డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ అంతకంతకూ పడిపోతూనే ఉన్నది. గురువారం మరో 5 పైసలు దిగజారి ఫారెక్స్ మార్కెట్‌లో ఆల్‌టైమ్ కనిష్ఠాన్ని తాకుతూ 84.88 వద్దకు క్షీణించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరల్లో పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణలు, దేశీయ స్టాక్ మార్కెట్ల నష్టాలు.. రూపీని ఒత్తిడికి గురిచేశాయి. ఈ క్రమంలోనే విదేశీ బ్యాంకులు, దిగుమతిదారుల నుంచి డాలర్లకు భారీగా డిమాండ్ కనిపించింది. నిజానికి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్ట్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి కరెన్సీ మార్కెట్‌లో డాలర్ పరుగులు మొదలయ్యాయి. ఇదే సమయంలో ఇతర దేశాల కరెన్సీల పతనం కూడా ఆరంభమైంది. ముఖ్యంగా ఆసియా దేశాల్లోని అన్ని కరెన్సీల విలువ క్రమేణా పడిపోతున్నదని ఫారెక్స్ ట్రేడర్లు గుర్తుచేస్తున్నారు. బ్రిక్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా) సభ్య దేశాలపై 100 శాతం సుంకాల పెంపు ఉంటుందని ట్రంప్ హెచ్చరించడమే కారణం అంటున్నారు.

**మూడు రోజుల్లో 27 పైసలు..**

గడిచిన 4 రోజుల్లో 3 రోజులూ రూపీ నష్టాలకే పరిమితమైంది. మిగతా ఆ ఒక్కరోజు ఎక్కడిదక్కడే ఉన్నది. ఇక ఈ మూడు రోజుల ట్రేడింగ్‌లో డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ 27 పైసలు కోల్పోవడం గమనార్హం. సోమవారం ఒక్కరోజే 20 పైసలు క్షీణించగా, బుధ, గురువారాల్లో మరో 7 పైసలు పతనమైంది. భారతీయ క్యాపిటల్ మార్కెట్ల నుంచి తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నట్టు ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. మరోవైపు కరిగిపోతున్న దేశంలోని ఫారెక్స్ రిజర్వులు సైతం పరిస్థితుల్ని మరింతగా దిగజార్చుతున్నాయి. ఈ ఏడాది సెప్టెంబర్ 28న 704.885 బిలియన్ డాలర్లతో ఆల్‌టైమ్ హైలో ఉన్న ఫారెక్స్ రిజర్వులు.. గత నెల 22న 656.582 బిలియన్ డాలర్లకు క్షీణించాయి. దాదాపు రెండు నెలల్లో 48.30 బిలియన్ డాలర్లు హరించుకుపోయాయి.

**ఇట్లయితే ఎదురు దెబ్బే...**

జీడీపీ వృద్ధిరేటు పతనం.. రూపాయి మారకం విలువ క్షీణత.. పెట్టుబడుల ఉపసంహరణలు.. దేశంలో ప్రమాద ఘంటికల్నే మోగిస్తున్నాయి. రూపాయి నష్టాలు.. దేశీయ దిగుమతుల్ని భారం చేస్తుండగా, ద్రవ్యోల్బణాన్ని కూడా ఎగదోస్తున్నది. ఇప్పటికే ఆర్బీఐ వడ్డీరేట్లను గరిష్ఠ స్థాయిల్లోనే ఉంచుతున్నది. ఇప్పుడు రూపీ తీరు.. ఇకపైనా వడ్డీరేట్ల కోతలకు వీల్లేకుండా చేస్తున్నది. ఇదే జరిగితే ఆయా రంగాల్లో వృద్ధి క్షీణించినట్లే.

## పడకేసిన పారిశ్రామికోత్పత్తి

## అక్టోబర్‌లో 3.5 శాతానికే పరిమితమైన వృద్ధి




దేశీయ పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. గనులు, విద్యుత్, తయారీ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో అక్టోబర్ నెలలో పారిశ్రామిక వృద్ధి 3.5 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 11.9 శాతంతో పోలిస్తే భారీగా తగ్గినట్లు కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. దేశవ్యాప్తంగా గనుల్లో ఉత్పత్తి గణనీయంగా పడిపోవడంతో మొత్తం పారిశ్రామిక ప్రగతిపై ప్రతికూల ప్రభావం చూపింది. క్రితం ఏడాది ఇదే నెలలో 13.1 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న గనుల రంగం అక్టోబర్ నెలకుగాను 0.9 శాతానికి పరిమితమైంది. అలాగే తయారీ రంగం కూడా 10.6 శాతం నుంచి 4.1 శాతానికి పరిమితమైంది. దీంతోపాటు విద్యుత్ ఉత్పత్తి కూడా 20.4 శాతం నుంచి 2 శాతానికి పడిపోయింది. 2023 అక్టోబర్ నెలలో 21.7 శాతం వృద్ధిని నమోదు చేసుకున్న క్యాపిటల్ గూడ్స్ రంగం ఈసారికిగాను 3.1 శాతానికి పరిమితమైంది. కన్స్యూమర్ నాన్-డ్యూరబుల్ రంగ వృద్ధి 2.7 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇది 9.3 శాతంగా నమోదైంది. కానీ, వినియోగదారుల మన్నికైన వస్తువుల ఉత్పత్తి విభాగం 5.9 శాతం వృద్ధిని కనబరిచింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-అక్టోబర్ మధ్యకాలంలో పారిశ్రామిక వృద్ధి 4 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇది 7 శాతంగా ఉన్నది.

**శాంతించిన ధరల సూచీ...**

గత కొన్ని నెలలుగా రికార్డు స్థాయిలో దూసుకుపోయిన ధరల సూచీ ఎట్టకేలకు శాంతించింది. నవంబర్ నెలలకుగాను రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. అక్టోబర్ నెలలో నమోదైన 6.21 శాతంతో పోలిస్తే తగ్గుముఖం పట్టింది. ఆహార పదార్థాలు తగ్గుముఖం పట్టడం, ముఖ్యంగా కూరగాయలు చౌక కావడం వల్లనే రిటైల్ ధరల సూచీ తగ్గుముఖం పట్టిందని కేంద్రం తాజాగా వెల్లడించింది. ఆహార పదార్థాల ధరల సూచీ 9.04 శాతానికి తగ్గింది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 8.70 శాతంతో పోలిస్తే పెరగగా, అక్టోబర్‌లో నమోదైన 10.87 శాతంతో పోలిస్తే భారీగా తగ్గింది.

## రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్

## ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్



అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు-పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.

# ఒకే ఒక్కడు సంపదలో ఎలాన్ మస్క్ అరుదైన ఘనత

**ఈ ఘనతను సాధించిన తొలి వ్యక్తిగా టెస్లా సారథి రికార్డు**

**మస్క్ సంపద 400 బిలియన్ డాలర్లపైనే**

**బ్లూంబర్గ్ తాజా నివేదిక**

**బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ జాబితా**

**165 బిలియన్ డాలర్ల సంపదతో 7వ స్థానంలో బిల్‌గేట్స్**

**144 బిలియన్ డాలర్లతో వారెన్ బఫెట్‌కు 10వ స్థానం**

**టాప్-10 ప్రపంచ సంపన్నులలో 8మంది టెక్నాలజీ ఇండస్ట్రీకి చెందినవారే**

**భారత్ నుంచి ముకేశ్ అంబానీకి 17వ స్థానం, గౌతమ్ అదానీకి 19వ స్థానం**

**టాప్-50లో నలుగురు భారతీయులకు చోటు**

**10.1 బిలియన్ డాలర్లతో తెలుగు వ్యాపారవేత్త మురళీ దివీ**



అమెరికా బహుళజాతి ఆటోమోటివ్ దిగ్గజ సంస్థ టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ పేరిట నయా రికార్డు నమోదైంది. ఇప్పటికే ప్రపంచ కుబేరుడిగా విరాజిల్లుతున్న మస్క్.. ఓ అరుదైన ఘనతను సాధించారు. మస్క్ సంపద ఏకంగా 400 బిలియన్ డాలర్ల మార్కును దాటేసింది మరి. ఇప్పటిదాకా ఈ మైలురాయిని ఎవరూ అధిగమించలేదు. దీంతో ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి వ్యక్తిగా మస్క్ నిలిచారు. బ్లూంబర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ తాజా వివరాల ప్రకారం మస్క్ సంపద విలువ 447 బిలియన్ డాలర్లకు చేరింది.

**ట్రంప్‌తో కిక్కు...**

ఇటీవలి అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించిన దగ్గర్నుంచి మస్క్ సంపద క్రమేణా పెరుగుతూపోతూనే ఉన్నది. ఎన్నికల్లో ట్రంప్ కోసం మస్క్ పనిచేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ట్రంప్ గెలుపు.. స్టాక్ మార్కెట్లలో మస్క్‌కు చెందిన కంపెనీల షేర్లకు విపరీతమైన ఊపును తెచ్చిపెట్టింది. ఇక టెస్లా, స్పేస్ఎక్స్ షేర్లలో ర్యాలీ మస్క్ సంపదను అంతకంతకూ పెంచేస్తున్నాయి. పెరిగిన డిమాండ్ నడుమ ఈ షేర్లను ఇన్వెస్టర్లు ఎగబడిమరీ కొనేస్తున్నారు. మస్క్ తన ప్రైవేట్ అంతరిక్ష అన్వేషణ సంస్థ స్పేస్ఎక్స్ షేర్లతో 50 బిలియన్ డాలర్ల సంపదను పెంచుకోగలిగారు. దీనంతటికీ ఇన్‌సైడర్ షేర్ సేల్ కారణమంటున్నారు. ప్రస్తుతం షేర్ ధర 135 డాలర్లదాకా ఉన్నది. ఇంకోవైపు టెస్లా షేర్ల విలువ ఆల్‌టైమ్ హైని తాకింది. ఒక్కో షేర్ 425 డాలర్లు పలుకుతున్నది.

**రెండు రోజుల్లోనే..**

గత నెల రోజుల్లో దాదాపు 136 బిలియన్ డాలర్లు మస్క్ సంపద పెరగగా.. కేవలం రెండు రోజుల్లోనే 58 బిలియన్ డాలర్లు పుంజుకోవడం గమనార్హం. మంగళవారం నాటికి ప్రపంచ కుబేరుల జాబితాలో రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్‌కు, మస్క్‌కు మధ్య సంపదలో తేడా 140 బిలియన్ డాలర్లే. కానీ గురువారం ఇది 198 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం అమెజాన్ అధిపతి జెఫ్ బెజోస్ సంపద విలువ 249 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఇక తాజా జాబితా ప్రకారం టాప్-5లో నలుగురు అమెరికన్లే. ఒక్కరే ఫ్రాన్స్ (బెర్నార్డ్ ఆర్నాల్ట్)కు చెందినవారున్నారు. కాగా, గురువారం నాటికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న టాప్-500 శ్రీమంతులతో ఈ జాబితాను బ్లూంబర్గ్ ఇచ్చింది. ఇందులో 26మంది భారతీయులున్నారు.

## భారత్ మార్కెట్లోకి వివో ప్రీమియం ఫోన్లు

## వివో ఎక్స్200 ప్రో, వివో ఎక్స్200 ఇవీ డిటెయిల్స్




ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ వివో తన వివో ఎక్స్200 (%200), వివో ఎక్స్200 ప్రో ఫోన్లను గురువారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. వివో ఎక్స్ 200ప్రో ఫోన్‌లో వీ3ం ఇమాజిన్ చిప్‌తోపాటు రెండు ఫోన్లలోనూ ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ లో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ప్రో ఫోన్ లో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. గత అక్టోబర్ నెలలో చైనా మార్కెట్లో ఈ ఫోన్ ఆవిష్కరించారు. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.94,999 పలుకుతుంది. కాస్మోస్ బ్లాక్, టైటానియం గ్రే రంగుల్లో లభిస్తుందీ ఫోన్. వివో ఎక్స్200 ఫోన్ 16 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.65,999, 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.71,999 పలుకుతుంది. కాస్మోస్ బ్లాక్, నేచురల్ గ్రీన్ కలర్ షేడ్స్‌లో లభిస్తుంది. ప్రస్తుతం రెండు ఫోన్లు ప్రీ బుకింగ్ చేసుకోవచ్చు. ఈ నెల 19 నుంచి సేల్స్ ప్రారంభం అవుతాయి. తొమ్మిది నెలల వరకూ నో-కాస్ట్ ఈఎంఐ ఆప్షన్ ఉంటది. రూ.9,500 వరకూ ఇన్ స్టంట్ డిస్కౌంట్, రూ.9,500 ఎక్స్చేంజ్ బోనస్ పొందొచ్చు. ఏడాది వారంటీ పెంచుకోవచ్చు. వివో ఎక్స్200, వివో ఎక్స్200 ప్రో పోన్లు ఆండ్రాయిడ్ 15 బేస్డ్ ఫన్ టచ్ ఓఎస్ 15 వర్షన్ పై పని చేస్తాయి. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల 1.5 కే రిజొల్యూషన్ (1,260ఐ2,800 పిక్సెల్స్) ఎల్టీపీఓ అమోలెడ్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. ఇక వివో ఎక్స్200 ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు 6.67 అంగుళాల 1.5 కే రిజొల్యూషన్ (1280ఐ2800 పిక్సెల్స్) అమోలెడ్ 8టీ ఎల్టీపీఎస్ డిస్ ప్లే కలిగి ఉంటుంది. రెండు ఫోన్లూ 4,500 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటాయి. వివో ఎక్స్200 సిరీస్ ఫోన్లు మీడియాటెక్ డైమెన్సిటీ9400 ప్రాసెసర్, జీస్ బ్రాండెడ్ ట్రిపుల్ రేర్ కెమెరాలు ఉంటాయి. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఎల్వైటీ-818 సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ వైడ్ యాంగిల్ కెమెరా విత్ ఆటో ఫోకస్, 200-మెగా పిక్సెల్ టెలిఫోటో ఐసో సెల్ హెచ్పీ9 సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్ అండ్ 3.7 ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఉంటాయి. ఇందులో వీ3ం ఇమేజింగ్ చిప్ ఉంటుంది. వివో ఎక్స్200 ఫోన్ 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్921 1/1.56అంగుళాల సెన్సర్ విత్ ఓఐఎస్ సపోర్ట్, 50-మెగా పిక్సెల్ జేఎన్1 సెన్సర్, 50-మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 టెలిఫోటో సెన్సర్ విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ ఫోన్లు ఉంటాయి. రెంటిలోనూ సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 32 మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.4, ఎన్ఎఫ్‌సీ, జీపీఎస్, బైదూ, గ్లోనాస్, క్యూజడ్ఎస్ఎస్, నేవిల్ సీ, ఏ-జీపీఎస్, ఓటీజీ, యూఎస్బీ టైప్ సీ-పోర్ట్ కనెక్టివిటీ ఉంటుంది. యాక్సెలరో మీటర్, అంబియెంట్ లైట్ సెన్సర్, కలర్ టెంపరేచర్ సెన్సర్, ప్రాగ్జిమిటీ సెన్సర్, ఈ-కంపాస్, ఫ్లిక్కర్ సెన్సర్, గైరో స్కోప్, లాటర్ ఫోకస్ సెన్సర్, ఇన్‌ఫ్రా రెడ్ బ్లాస్టర్ ఉంటాయి. అథంటికేషన్ కోసం రెండు ఫోన్లలోనూ ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది. వివో ఎక్స్200 ప్రో ఫోన్ 90వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్, 30 వాట్ల వైర్ లెస్ చార్జింగ్ మద్దతుతో 6000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, వివో ఎక్స్200 ఫోన్ 90 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5800 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటాయి.

## కేవలం రూ.50 పెట్టుబడితో చేతికి రూ.35 లక్షలు అద్భుతమైన ప్లాన్!



ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం.. ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

ఇండియా పోస్ట్ ఆఫీస్ అనేక రకాల పొదుపు పథకాలను నిర్వహిస్తోంది. పోస్టాఫీసు పథకాల్లో పెట్టుబడి పెట్టి లక్షలాది మంది మంచి రాబడులు పొందుతున్నారు. అందుకే ప్రజలు పోస్టాఫీసు పథకాల్లో డబ్బును పెట్టుబడి పెడతారు. పోస్టాఫీసులో డబ్బు పెట్టుబడి పెట్టడం రిస్క్ ఫ్రీగా పరిగణిస్తారు.

**1 / 5**

ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు. ప్రజలు తమ డబ్బును సురక్షితమైన, మెరుగైన రాబడి పథకాలలో పెట్టుబడి పెట్టవచ్చు. పోస్ట్ ఆఫీస్ అటువంటి పథకం గ్రామ సురక్ష యోజన. ఈ పథకంలో మీరు రోజుకు కేవలం రూ. 50 ఆదా చేయడం ద్వారా రూ. 35 లక్షల రాబడిని పొందవచ్చు.

**2 / 5**

గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామ్ సురక్ష యోజన గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో ఒక భాగం. ఈ బీమా పాలసీ దేశంలోని గ్రామీణ ప్రజల కోసం 1995 సంవత్సరంలో ప్రారంభించారు.


**3 / 5**

గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి. గ్రామ సురక్ష యోజనలో 19 నుండి 55 సంవత్సరాల మధ్య ఉన్నవారు పెట్టుబడి పెట్టవచ్చు. ఈ పథకంలో 10 వేల రూపాయల నుండి 10 లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ప్రీమియం చెల్లించడానికి అనేక ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

**4 / 5**

మీరు ప్రీమియంను నెలవారీ, త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది. మీరు ప్రీమియంను నెలవారీ,









త్రైమాసికం, అర్ధ సంవత్సరం, వార్షికంగా చెల్లించవచ్చు. గ్రామ సురక్ష యోజన గురించి అందించిన సమాచారం ప్రకారం, ఈ పథకంలో ఒక వ్యక్తి నెలకు రూ. 1,515 అంటే రోజుకు కేవలం రూ. 50 పెట్టుబడి పెడితే, అతను రూ. 35 లక్షల వరకు పొందవచ్చు. మీరు 19 సంవత్సరాల వయస్సులో గ్రామ సురక్ష యోజనను కొనుగోలు చేస్తే, 60 సంవత్సరాల వయస్సు వరకు పెట్టుబడి పెట్టడం వలన మీకు 34.60 లక్షల రాబడి లభిస్తుంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332